ఆంధ్రపత్రిక

217029

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 34 No 323 WEDNESDAY 17th MARCH 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

హైదరాబాద్‌లో తక్షణం బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలి

కాశ్మీర్ విషయంలో రెండున్నర మాసాల

వృధా కాలయాపన

భద్రతామండలి తన ప్రాథమిక విధ్యుక్తాన్ని నిర్వర్తించలేదని న్యూయార్కు రేడియోలో ఎన్. జి. అయ్యంగార్ ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 16. "కాశ్మీర్ విషయంలో భద్రతామండలి తన ప్రాథమిక విధ్యుక్తధర్మాన్ని కూడా ఇంతవరకు నిర్వర్తించలేక పోయినది. కాశ్మీర్ సమస్యను భద్రతామండలికి నివేదించి రమారమి రెండున్నర మాసాలు కావస్తున్నప్పటికీ, కాశ్మీర్‌లో జరుగుతున్న పోరాటాన్ని విరమింపజేయడానికి అయినా భద్రతామండలి ఇంతవరకు చర్యతీసుకోలేదు" అని భారతీయ ప్రతినిధివర్గ నాయకుడైన ఎన్. గోపాలస్వామి అయ్యంగారు న్యూయార్కు రేడియోలో గత రాత్రి మీట్ ది ప్రెస్ అనే రేడియో వ్యాఖ్యాతకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు.

ఈ ఇంటర్వ్యూను న్యూయార్కు రేడియోవారు ప్రసారం చేశారు.

"యుద్ధాన్ని నివారించడానికి తక్షణమే చర్యలు తీసుకోవడం బదులు, తరువాత ఎప్పుడో ఆలోచించవలసిన విషయాలపై ముందునుంచే అనవసరమైన చర్చలు సాగిస్తూ, భద్రతా మండలి వృథా కాలయాపన చేస్తున్నది.

ఏ ఆశయ లక్ష్యముల పునాదిపై ఐక్యరాజ్య సమితి నిర్మింపబడినదో ఆ ఆశయములోనూ, లక్ష్యములలోనూ భారతదేశానికి గాఢమైన విశ్వాసం ఉన్నది. ఆ లక్ష్యములకు ఐక్యరాజ్య సమితి కట్టుబడి ఉన్నంతకాలమూ, మేము దానిని బలపరచడానికి సర్వశక్తులా ప్రయత్నిస్తాము. కాని, ఇంతవరకు తన ఎదుటికి వచ్చిన వివిధ సమస్యల మీదనూ ఐక్యరాజ్యసమితి ప్రదర్శించిన వైఖరినీ, వ్యవహరించిన తీరునూ పర్యాలోకనం చేసి చూడగా, నాలో కొంత నిరాశాభావమే జనిస్తోంది. సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, ప్రజాహిత, రంగాలలో ఐక్యరాజ్య సమితి చాలా ప్రశస్తమైన సేవ చేసి. కాని, రాజకీయ రంగంలో అది సాధించిన ఫలితాలు మాత్రం నిరాశాజనకంగా ఉన్నవని చెప్పకతప్పదు. రాజకీయ రంగంలో ఐక్యరాజ్య సమితి ఏ విషయాన్ని ఎత్తుకున్నా, తాత్కాలికమైన ప్రయోజనాలకూ సంకుచితమైన స్వజాతీయ స్వలాభాలకూ ప్రాధాన్యం ఇచ్చి సమితి యొక్క మూల లక్ష్యాలను ఉదాత్తమైన ఆశయములను విస్మరిస్తున్నారేమో నన్న భయం ఒకటి నన్ను ప్రబలంగా ఆవహిస్తోంది. ఐక్యరాజ్య సమితిపై అధికత్వం

(3-వ పేజీ చూడుడు)

ఆసాంలో సంపూర్ణ మత సామరస్యము

లార్డు మౌంట్‌బాటన్ ప్రశంస

అసాము అతిసంపన్నమైన రాష్ట్రమగునని జోస్యము

షిలాంగ్, మార్చి 15 నేడు భారత దేశ గవర్నరు జనరలు లార్డు మౌంట్‌బాటను పతీసమేతముగా షిలాంగ్ వచ్చే సినప్పుడు నగర పౌరులు వారికి ఘన మనుస్వాగతమొసంగిరి. తోరణాలతో చక్కగా నలంకరింపబడిన ద్వారములు నిర్మింపబడెను. మార్గమున్న ముల గాలించుచుండిన జనసమూహములు హర్షధ్వానముల నిరువైపుల బారులుదీర్చి నిలుచుండిరి. ప్రభుత్వ భవనమునందలి పచ్చిక బయలులో లార్డు మౌంట్‌బాటనుకు సైనికాభివందనము జరిగెను.

కాంగ్రెస్ కమిటీవారి సత్కారసభయందుపన్యసించుచు లార్డు మౌంట్‌బాటను యిట్లుచెప్పిరి. "అసామునకురావలెనని నేను అత్యంతము వాంఛించుచుంటిని. ఎందుకనగా జపానుతో యుద్ధం జరుగుచుండినప్పుడు, నేను యిచ్చట సర్వసేనాధిపతిగానుండగా ఆసాము మా స్థావరముగా నుండెను. జపానువారిని పారద్రోలి, మహత్తరమైన విజయమును సాధించుటకు అసాం ప్రజలు మాకు తోడ్పడిరి. నేను యిచ్చటికి రాగోరుటకు మరియొక కారణముగూడ కలదు. సంపూర్ణముగ శాంతి చేకూర్చియున్న రాష్ట్రములలో అసాము ఒకటి. ఈ రాష్ట్రమునందు ప్రతి భాగము లోను మనకతిప్రియుడైన కీ॥ శే॥ గాంధిమహాత్ముని బోధనలు అనుసరింపబడుచున్నవి. ఇట్టి రాష్ట్రమును నేను చూడగోరితిని. అసామునందలి వివిధ మతములవారు సంపూర్ణ సఖ్యభావమున మెలంగుచున్నందుకు నేను వారినభినందించుచున్నాను. ముందు అసాము భారతదేశములో అత్యంత సంపన్నమగు రాష్ట్రములలో నొకటిగా నుండునని నేను జోస్యము చెప్పుచున్నాను. ఇచ్చట బ్రహ్మపుత్రా మహానదియున్నది. ఈ నదీజలములనుండి బ్రహ్మాండమైన విద్యుచ్ఛక్తి యుత్పత్తి చేయు అవకాశము కలదు. చవకగా ఉత్పత్తియగు ఈ విద్యుచ్ఛక్తిని రాష్ట్రమంతటికి సరఫరాచేసి నీటిలు, క్రొత్తగా పరిశ్రమలను నిర్మించు అవకాశము కలదు."

నేటి ఉదయము లేడీ మౌంట్‌బాటను ఆసాం సివిల్ సప్లయిసుల ఇన్‌స్పెక్టర్ జనరల్ కర్నల్ ఏ. ఎస్. చోప్రాకి దర్శనమొసంగి మాట్లాడెను. అనంతరము ఆమె లేడీ హైదరీతోసహా స్థానిక ఆసుపత్రులను సందర్శించెను. (అ. ప్రె)

కాశ్మీర్ సమస్య తిరిగివాయిదా?

భద్రతా మండలిలో పాలస్తీనాపై చర్చ

లేక్‌సక్సెస్, మార్చి 15 ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధివర్గాల మధ్య సంప్రదింపులు అతి నెమ్మదిగా సాగుతున్నట్లు, రేపు మధ్యాహ్నం భద్రతామండలిలో జరుగవలసిన కాశ్మీరుచర్చ వాయిదా వేయబడి దానిస్థానే పాలస్తీనా సమస్య చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. వాయిదా ఏ తేదీకో తెలియలేదు.

ఇండియా, పాకిస్థాన్ వర్గాల మధ్య సమాధానం కుదిరేటట్లు చేయవలసిన బాధ్యత మండలి అధ్యక్షుడు డాక్టర్ సియాంగ్ పైనవున్నది కాని ఆయనకు అగ్రరాజ్య పాలస్తీనా సంభాషణలలోనూ, శ్రీఘ్రగా కార్యక్రమంలోకి ఎక్కిన జెరూసలేమ్‌కియూ సమస్యతోనూ ఊపిరిసలపటంలేదట. ఇండియా పాకిస్థాన్, భద్రతామండలి ముగ్గురకూ అంగీకారంగావున్న ఒక తీర్మానమును ఈ వారంలోనే ముసాయిదా చేయవలసినభారం డాక్టర్ సియాంగ్ మీద నున్నది.

మండలిలోని తక్కిన అన్నివర్గాలు కాశ్మీర్ సమస్యను అధ్యక్షునిపైకి నెట్టి తాము మూకీభావం వహించి ఊరకున్నాయి.

నైజాంలో అశాంతి అధినివేశంలో అశాంతికి దారితీస్తుందని గాడ్గిల్ ప్రకటన

కేంద్రశాసనసభలో ప్రభుత్వవిధానాన్ని వివరిస్తూవి మర్శలకుసమాధానం

ఢిల్లీ, మార్చి 15 నేడు భారత ప్రభుత్వ పార్లమెంటులో సంస్థాన వ్యవహార శాఖా మంత్రియగు సర్దార్ వల్లభాయ్ పటేలుగారికి బదులుగా పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రియగు యన్. వి. గాడ్గిల్ గారు సంస్థానాల విషయమును ముఖ్యముగా హైదరాబాదు సమస్యను గూర్చియు ఒక ప్రకటన చేసిరి.

హైదరాబాద్‌లో వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలని హెచ్చరించారు. సరిహద్దు ప్రాంతాల అశాంతి అధినివేశంలో అశాంతికి దారితీయగలదనీ, కనుక ఈ సరిహద్దు దురాక్రమణలు నరికట్టడానికి ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుందని శ్రీ గాడ్గిల్ స్పష్టం చేశారు.

దేశములోనిసంస్థానము లనేకము వేర్వేరు కోటనములుగా సంపుటీకరింపబడినవి. కాని నాలుగు వర్గములకు చెందిన చిన్న సంస్థానములింకనుసంపుటీకరింపబడవలసియున్నవి. అవి ఏవనగా మాల్వా సంస్థానములు 28 న్నూ, బుందేలుఖండు సంస్థానములు 30 యున్నూ, తూర్పు పంజాబు సంస్థానములు కొన్నియున్నూ, గుజరాతు సంస్థానములు కొన్నియున్నూ సంపుటీకరింపబడవలసి యున్నది. ఈ సంపుటీకరణ విషయమై ఆయా సంస్థానాధిపతులతోను, ఆచటి ప్రజామండలులతోను సంప్రదించుటకై సంస్థాన వ్యవహారశాఖా కార్యదర్శి నియమింపబడెను. ఈ పనియంతయును యీ మాసాంతమునకు పూర్తికాగలదు. రేవాయున్నూ, బుందేలుఖండు సంస్థానములున్నూ ... సంపుటీకరింపబడునని భావించవచ్చును. 1947 ఆగస్టు 15 తేదీ బ్రిటిష్‌వారు యీదేశము విడిచి వెళ్లినప్పుడు యీదేశములో 600 కంటె హెచ్చుగా స్వతంత్రదేశ సంస్థానములుండెను. ఇప్పుడు 30 సంస్థానములు మాత్రమే లెక్కతేలుచున్నవి.

ఇదిగాక ఇంకా కొన్ని చిన్న చిన్న సంస్థానములు కలవు. అవికూడా ఇండియా ప్రభుత్వమునందు లీనము కావలెను. లేదా సంపుటీకరణము కావలెను. లీనము కాకుండా నిలిచియున్న పెద్ద సంస్థానములుకూడా కొన్ని కలవు. రాజ్యాంగపరిష

(3-వ పేజీ చూడుడు)

ఇటలీ ఎన్నికలు

అమెరికా విదేశశాఖ హెచ్చరిక

వాషింగ్టన్, మార్చి 15. ఇటలీలో ఏప్రిల్ 18-వ తేదీన శాసనసభా ఎన్నికలు జరుగుతవి. ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థులు గెలిచినట్లయితే, పునర్నిర్మాణ కార్యక్రమం నిమిత్తం కావలసి ఇటలీకి ఏవిధమైన ఆర్థికసహాయమూ చేయలేమని అమెరికా విదేశశాఖ ఇటలీ ప్రభుత్వానికి తెలియజేసింది. ఇటలీ కమ్యూనిస్టులు అమెరికా తలపెట్టిన యూరప్ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతిఘటిస్తున్నారు (యు. ప్రె.)

ప్యారిస్, మార్చి 15. స్కాండినేవియాతో ఆర్థికంగా సహకరించడం విషయమై స్కాండినేవియా, హాలెండు ప్రతినిధులు ఏప్రిల్ మొదటివారంలో కోపెన్‌హాజెన్‌లో సమావేశం అవుతారు అని డేనిష్ విదేశాంగ మంత్రి ప్రకటించారు.

సత్యం, అహింసపై ఆధారపడే సాంఘిక వ్యవస్థాస్థాపనము

సర్వోదయ సమాజలక్ష్య, సాధననిర్వచనము

వార్ధా, మార్చి 15 నిర్మాణ కార్యకర్తల నిర్వాహకుల సభవారు సర్వోదయ సమాజ స్థాపనవిషయమై ఒక తీర్మానము గావించు ముందు సత్యము, అహింసపై ఆధారపడు వర్ణరహిత సాంఘిక వ్యవస్థాస్థాపనమే సర్వోదయ సమాజలక్ష్యమని నిర్వచించుచున్నారు. ఈ వ్యవస్థలో దురపేక్షించునటు ఉండదు, వ్యక్తులు, సంఘము సర్వతోముఖముగా అభివృద్ధినొందుటకు సంపూర్ణావకాశ ముండునని తీర్మానము స్పష్టము చేయుచున్నది.

గాంధిమహాత్ముని ఆశయములలో విశ్వాసమున్నవారి సమాజమును స్థాపించుటవసరమని తీర్మానముయొక్క ఉపోద్ఘాతము ప్రకటించుచున్నది. సమాజలక్ష్యములను సాధించుటకు 22 మార్గములు సూచింపబడుచున్నవి. అవి ఏకవ మత సఖ్యము విభిన్న మతములవారు, కులములవారు సమ్మిశ్రమగుటకు ప్రాధాన్యమొసంగబడుచున్నది. "అస్పృశ్యతానివారణము కొన్ని వర్ణములవారిపైగల నిషేధములతొలగింపు, ఖద్దరు, ఇతర గృహపరిశ్రమలు; గ్రామ పారిశుద్ధ్యము, నయీతాలీమ్; స్త్రీలకు ఘన

(3-వ పేజీ చూడుడు)

అస్సాం తూర్పు బెంగాల్ రాష్ట్రాల సరిహద్దు తగాదా

ప్రత్యేక విచారణసంఘ స్థాపనకు ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాల నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 15 తూర్పుబెంగాలలోని సిల్హెట్ జిల్లాకూ అస్సాము రాష్ట్రానికి మధ్యవచ్చిన సరిహద్దు తగాదాను తీర్చడానికి ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలు కలిసి ఒక సరిహద్దు నిర్ణయ సంఘమును నియమించటానికి నిశ్చయించాయి. నిర్ణయానికి రాడ్‌క్లిఫ్ తీర్పు ప్రమాణంగా వుంటుంది. ముందుగా రెండువైపుల అధికారులు పారిస్థితులను గూర్చి తరువాత సంఘానికి ప్రవాహాలను గూర్చి పీలు విచారణ చేస్తారు. ఒకరి నివేదికను ఉభయ ప్రభుత్వాలకు సమర్పిస్తారు. ఇండియా తరఫున శ్రీ కోహిణీకుమార్ చౌదరి, పాకిస్థాన్ తరఫున సయ్యద్ మాజిముద్దీన్ సరిహద్దు సంఘంలో ప్రాతినిధ్యం వహిస్తారు.

వర్ధాలో మహాత్ముని కుటీర దర్శనం

ప్రవాహంవలె యాత్రికుల రాక

వార్ధాగంజ్, మార్చి 15 గాంధిమహాత్ముని కుటీరమునకు యాత్రీకులు ప్రవాహరూపమున వచ్చుచున్నారు. మహాత్ముడు ఉపయోగించిన వస్తువులు కుటీరమున వానిస్థానములయందుంచబడినవి. సూన్య కుటీరమును గర్తించగానే ప్రేక్షకుల మనస్సులలో మహాత్ముని నిర్యాణమువల్ల యేర్పడిన వెలితి ప్రస్ఫుటమయ్యెను.

41 లక్షలమంది కాందిశీకులు

తూర్పు పంజాబ్ చేరారని డిప్యూటీకమిషనరు ప్రకటన

జలంధర్, మార్చి 15 పశ్చిమ పాకిస్థాన్ నుండి తూర్పు పంజాబుకు ఇంతవరకూ 41 లక్షల హిందూ, సిక్కు శరణార్థులు వచ్చారనీ, ఇంకా పశ్చిమ పంజాబులో 700 మంది మాత్రమే ఇతర శరణార్థులు మాత్రమే మిగిలివున్నారనీ శరణార్థుల డిప్యూటీ కమీషనర్ షౌరి నేడొక పత్రికా సమావేశంలో చెప్పారు.

11 తూర్పు పంజాబ్ జిల్లాలలోని 51 శిబిరాలలో సుమారు 4½ లక్షల మంది కాందిశీకులు క్రిక్కిరిసి వున్నారనీ, ఒక్క కర్నాల్ జిల్లా శిబిరంలోనే 1 లక్ష 3 వేల మంది వున్నారని ఆయన వెల్లడించారు. జలంధర్, లూథియానా, కర్నాల్, పానిపట్, మొదలైన పట్టణాలలో ప్రభుత్వం శరణార్థుల కొరకై 4000 పక్కా భవనములను నిర్మిస్తుందనీ, సోనేపేట, కల్వాల్ గుర్గాన్, హోషియార్పూర్, మొదలైన చోట్ల ఒక్కొక్కదానిలో 500 ఇండ్లు చొప్పున నిర్మిస్తుందనీ కూడా షౌరి చెప్పారు. శరణార్థులకు ప్రభుత్వం కంబళ్ళు, చొక్కాలు, చీరలు యితర దుస్తులను సప్లయిచేస్తోంది. వైద్య విద్యా సౌకర్యం చేస్తోంది. అనికూడా ఆయన వెల్లడించారు.

"కమ్యూనిస్టులకు జబాబుదారీ గల ఉద్యోగాలు ఇవ్వబడవు"

బ్రిటిష్‌ప్రధాని అట్లీప్రకటన


లండను, మార్చి 15 నేడు కామన్సు సభలో బ్రిటిష్ ప్రధాని అట్లీ యిట్లు చెప్పెను. ప్రభుత్వ భద్రతకు ముఖ్యమైన ప్రభుత్వోద్యోగములలో దేనియందును కమ్యూనిస్టుపార్టీ మెంబరైనవానికి గాని ఫాసిస్టుపార్టీలో చేరినవారికిని యిష్టములో కూడా ఇటీవల వర్తించును కమ్యూనిస్టు పార్టీతో సంబంధం ఉన్నట్లుగా అనుమానింపబడినవాడు కూడా నిషేధింపబడును. రహస్య వ్యవహార శాఖలకు

అట్టివారైనవారికి యితర ఉద్యోగాలివ్వ కారణం లివ్వబడును. కమ్యూనిస్టులు దేశప్రభుత్వముయెడల భక్తితత్పరులు కారని నేను సూచించుటలేదు. కామన్సు సభలోని 2 కమ్యూనిస్టు మెంబర్లలో నొకరగు విల్లీ యం గలాచరుగారు యీప్రకటన వినివవ్వెను ఎర్రజండాపాట పాడుట కారంభించిరి. అప్పుడు సభ్యులందరు ఆగ్రహావేశులై కేకలువేసిరి. గల్లాగారు మాట్లాడుచు "ఇంకా యింకేమీ లేదు" చెప్పిరి.

కమ్యూనిస్టులు తమదేశ ప్రభుత్వముయెడల భక్తికలవారని నేను చెప్పను. కాని సమయం దొరికితే, అన్యరాజ్యానికి సహాయంచేయుటకు స్వదేశ ప్రభుత్వ రహస్య వ్యవహారములను వెల్లడిచేయగలరు. టోరీలవిషయములోను అమెరికాలోని కోటీశ్వరులగూర్చియు నేనేమియు చెప్పజాలను. కమ్యూనిస్టులు 1939-40, 41 సం॥ లో కమ్యూనిస్టుల చర్యలను నేను మరచిపోలేదు. యూదులు, సోషలిస్టులు యీదేశ ప్రభుత్వముయెడల భక్తి ప్రపత్తి కలిగియున్నారు. కనుక కమ్యూనిస్టులను శంకించినట్లుగా వారిని శంకించనక్కరలేదు

గ్రహచార పంచాంగం

సర్వజిత్ సం॥ ఫాల్గుణ శు॥ షష్ఠి 1948 సం॥ మార్చి 17 బుధవారం
షష్ఠి ఉ 7-23 రో॥ రా 10-0 ... వ 1-59 ల 3-35 ల.
శుభసప్తమి మార్చి 18 గురువారం
సప్తమి ఉ 6-40 వర్జ్యం అమృత ఘ 8-11 మృగశిర రా 9-24 వర్జ్యం ఘ 8-23 ల.



శ్రీ ఆంధ్రపత్రిక

సర్వజిత్ సం॥ ఫాల్గుణ శు॥ షష్ఠి
బుధవారము

భారత ప్రభుత్వబాధ్యత

"హైదరాబాదు పరిష్కారాన్ని ప్రతిఘటించే పెద్దసమస్య కానేకాదు. తలుచుకొనినప్పుడు ఈ సమస్యను సులభముగ సునాయాసముగ పరిష్కరింపగలము. కాని సత్ఫలితములు సంప్రాప్తము కాగల సద్మార్గమున ఈ సమస్యను పరిష్కరింపదలచితిమి" అని ఒక్క భారత ప్రధానామాత్యుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూగారు విశాఖపట్నములో సభలలో ప్రసంగించుచూ వెల్లడించిరి. సరిహద్దు సంఘర్షణలు అధినివేశ ప్రభుత్వమును ఆందోళన కలిగించుచున్నవని, ఆంధ్ర ప్రాంతము నుండికూడ కొందరు సంస్థానమున ప్రవేశించి దౌర్జన్యచర్యలు జరుపుచున్నట్లు నైజాం ప్రభుత్వము తమకు ఫిర్యాదుచేసెనని ఇందువల్ల నైజాం పోలీసుల దురాక్రమణను ప్రతిఘటించుట సాధ్యముగాకున్నదని కనుక ఆంధ్రులు తమ వైపునుండి సరిహద్దు అతిక్రమణ విరమింపవలెనని కూడ ప్రధానామాత్యుడు సలహా నిచ్చెను.

హైదరాబాదుసమస్య నానాటికి క్లిష్టముగుచున్నది. సంస్థానమున అరాచకచర్యలు సరిహద్దున దౌర్జన్యచర్యలు హద్దుమీరి జరుగుచున్నవి. భారతప్రభుత్వము ఈ సరిహద్దు సంఘటనల నివారింపలేకున్నదని పండిట్ నెహ్రూగారు గతవారము అధినివేశ శాసనసభయందు అంగీకరించిరి. ఆస్తి ప్రాణనష్టములుకూడ ప్రభుత్వమునకు తెలియుటలేదు. రాష్ట్రప్రభుత్వముకూడ నిస్సహాయ స్థితియందుండెను. క్రిందటి ఆరుమాసములుగ అధినివేశ– సంస్థానప్రభుత్వములకు జరుగుచుండిన సంప్రతింపు లిప్పటివరకు ఒక దారికివచ్చియుండలేదు. తిరిగి సంప్రతింపులు ప్రారంభము కానున్నవి.

ఈలోపున సంస్థానమున వివిధపక్షముల ప్రాతినిధ్యము కలిగి నటువంటి ప్రభుత్వమును నెలకొల్పుటకు ప్రధాని లాయక్ అలీగారు ఒకసర్వపక్ష సమావేశమును జరుపదలచిరి. సంస్థాన కాంగ్రెస్ నాయకుల కారాగారము లందె యుంచి, వారిలో సంబంధములేక సర్వపక్ష సమావేశమును జరుపుట నిరుపయోగమని సంస్థానమునందలి ప్రముఖ నాయకులు లాయక్ అలీగారికి సూచించిరి. స్వాతంత్ర్యవాదులు ప్రభుత్వ విధానములు పట్ల అసంతృప్తిని వెల్లడించుచున్నప్పటిని విరమించిరి. కాని ప్రభుత్వ వైఖరిలో మాత్రము ఇప్పటివరకు ఎట్టి మార్పును వచ్చియుండలేదు. ఇత్తెహాద్ ఉల్ ముస్లిమీను యథేచ్ఛగ తమ దౌర్జన్య చర్యలను కొనసాగించుచుండెను. ఇత్తెహాద్ అధ్యక్షులు రిజ్వీగారు ఉద్రేకపూరితములగు ప్రసంగము లచేయుచు సంస్థానమున అశాంతి ప్రోత్సహించుచుండిరి. సంస్థాన ప్రభుత్వము వీరి విషయమై అనుసరించుచున్న విధానమును బట్టి నైజాం ప్రభుత్వ ఋజువర్తనమునే శంకింపవలసి వచ్చుచున్నదని మొన్న అధినివేశ శాసనసభలో సర్దార్ వల్లభాయ్ పటేల్‌గారి తరఫున సంస్థానశాఖపై అధినివేశ శాసనసభ విమర్శలకు సమాధానము నొసగుచు మంత్రి గాడ్గిల్‌గారు ప్రకటించిరి.

దక్షిణ, మధ్య, పశ్చిమ భారతదేశముల శాంతి హైదరాబాదు సమస్య తృప్తికర సత్వర పరిష్కారముపై ఆధారపడియున్నదని, కనుక అధినివేశ ప్రభుత్వము ఈ సమస్యను చిరకాలము పరిష్కారముగాకుండ ఉండనివ్వజాలదని వెల్లడించి, అచిరకాలమున పరిష్కారమునకు ఒక్కటేమార్గమున్నదని, అది సంస్థానమున సంపూర్ణబాధ్యతాయుత ప్రజాప్రభుత్వమును నెలకొల్పుటేనని స్పష్టీకరించిరి. సంస్థానము భారతసమితిలో చేరినను చేరకపోయినను బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పిన సంస్థాన సమస్యలు సంతృప్తికరముగా పరిష్కారంకాగలవు. కాని సంస్థానమున నెలకొన్న బాధ్యతాయుత ప్రభుత్వం నైజాం భవిష్యత్తు విషయమున ఇప్పటివిధానమును అనుసరింపజాలదు. సంస్థాన ప్రజలు యావన్మంది హైదరాబాదు భారతసమాఖ్యలో చేరవలెననియే కోరుచుండిరి. కనుక నే జనవాక్య నిర్ధారణ కూడ అవసరముగాదని, ప్రస్తుత పరిస్థితులలో ప్రజాభిప్రాయ సేకరణ ప్రయోజనము లేదని కాశింరజ్వీగారు ప్రకటించిరి. సంస్థాన భవిష్యత్తును గురించి, ముందు ముందు భారత సమితితో హైదరాబాద్‌కు ఏట్టి సంబంధము ఉండవలెనను విషయమునుగురించి నిర్ధారణమైనగాని నైజాం ప్రభుత్వము బాధ్యతాయుత ప్రభుత్వమును స్థాపించుటకు సమ్మతించదు. గనుక భారత ప్రభుత్వము హైదరాబాదు సమస్యను తానెంతవరకు పరిష్కరింపగలదో స్పష్టము చేసినగాని సంస్థాన ప్రజలును, సంశ్లిష్టప్రాంత ప్రజలును తమముందు కార్యక్రమమును నిర్ణయించుకొనజాలరు. ప్రభుత్వము సరిహద్దు ప్రాంతమున తగిన కట్టుదిట్టములు చేసినగాని అరాచకము తగ్గదు. ప్రభుత్వ మిప్పటికైనా ఎక్కువశ్రద్ధ చూపవలసియున్నది.

భోపాలును ఇతర రాష్ట్రాలతో కలిపివేయ అంగీకరించను

నవాబు ప్రకటన

భోపాల్, మార్చి 15: "భోపాలు సంస్థానాన్ని ఇతరరాష్ట్రాలతోకానీ, సంస్థానాలతోకానీ, కలిపివేయటానికి జరిగే ప్రయత్నానికి నేను అంగీకరించను. భోపాలు సంస్థానానికి ప్రస్తుతం ఉన్న హోదా, వ్యక్తిత్వాలకుకానీ, దాని ప్రస్తుత సరిహద్దులకు భంగం కలిగించేదికానీ, అయినఎటువంటి ప్రయత్నానికినేనులంగీకరించను. నేను త్వరలోనే బాధ్యతాయుత ప్రభుత్వాన్ని నెలకొల్పి, త్వరలోనే రాజ్యాంగం అమల్లోకివచ్చే ప్రయత్నాలు చేస్తున్నాను. ప్రజలు పదవులకుకూడ తాము, సంస్థానవ్యక్తిత్వాన్ని నిలపగలరని భావిస్తున్నాను" అని భోపాల్ నవాబు ఈ వేళ తన సంస్థానపర్యటనలో ప్రకటించాడు.

ఈ పర్యటనసందర్భంలో ఆయన గ్రామాభివృద్ధికోరకు 39,85,000 రూపాయలను విరాళంగా ఇచ్చాడు. దానిలో 30 లక్షల రూపాయలు కిస్తులకిందన రూపేణా ఇవ్వబడుతుంది. 15,60,000 రోడ్ల నిర్మాణానికి ఇవ్వబడ్డది. 2 లక్షలు శ్మశానవసతుల కోసం నిమిత్తం, రైతులకు అప్పులుగా ఇస్తారు, 1,50,000 బావులు, చెరువుల మరమ్మతుకు వినియోగిస్తారు. 50 వేలు మసీదుల, ఆలయాల మరమ్మతుకు వినియోగిస్తారు. సంస్థానంలో జరిగిన పవారాలమీద ఉన్న అన్ని రకాలకం ప్రోల్లీ నరద్దుచేస్తూ ఆయన ప్రకటించాడు.

ఇండియా పాకిస్తాన్ ప్రతినిధుల సభ

అనేక అంశములపై ఏకీభావము

లాహోరు, మార్చి 15 మూడు రోజుల నుండి యిక్కడ జరుగుచుండిన ఇండియా, పాకిస్తాను పునర్నిర్మాణ శాఖ మంత్రుల సభ నేడు 7½ గంటల కిడ్లు ముగిసినది. ఈ సభ సమావేశమయ్యెను. అపరాహ్ణం 3 గంటలకు ప్రారంభమైనసభ రాత్రి 10-30 కు అంతమయ్యెను.

రెండు అధినివేశముల ప్రతినిధులు అనేక అంశములపై ఒడంబడికకు వచ్చినట్లు తెలియుచున్నది. శరణాగత సమస్యలకు సంబంధించిన అనేక విషయములలో ఒప్పందములు గావింపబడినవి.

ఇండియామంత్రి శ్రీ కె. సి. నియోగీ, పాకిస్తానుమంత్రి గజ్నఫరాలీ ఖాన్ గారలు. కాంగ్రెస్ మేనేజర్ శాఖ అధినివేశముల పునర్నిర్మాణ శాఖ కార్యదర్శులు, తూర్పు పశ్చిమ పంజాబు ప్రభుత్వాధికారులు వేరే పరిసర హోజరైరి. సంభాషణల ఫలితములను గురించి రేపు ఉదయము అధికారికముగ ప్రకటన జరుగును. అ. ప్రె.

డచ్చి ఇండొనేసియా ప్రతినిధుల వచ్చిలు

బటేవియా, మార్చి 15: భద్రతాసంఘం నడుపుతున్న సంప్రదింపులలో డచ్చివర్గానికి నాయకుడైన డా. వాన్ మోయిజన్ ప్రకటన, రిపబ్లికన్‌వర్గ నాయకుడైన డా. మహ్మద్ రోమ్ నేడు కలుసుకొని వ్యక్తిగత సంభాషణలు సాగించారు. ఇవి ఇండొనేసియా సమస్యా పరిష్కారమునకు తోడ్పడగలవని అనుకుంటున్నారు.

నేడు సామరస్య సంఘపు భద్రతా కమిటీ సమావేశమైంది. ఈవారమంతా సామరస్య సంఘానికి చెందిన వివిధ ఉపసంఘాలు సమావేశమై ఆర్థిక, రాజకీయ, సాంఘిక, పరిపాలనా విషయాలను సమగ్రంగా పరిశీలిస్తాయి.

హూంచ్, నౌషీరాలలో విమానాల విజృంభణ

కాశ్మీర్ యుద్ధగమనం

జమ్మూ, మార్చి 15: అతివృష్టికల్ల వాతావరణం దుర్భరంగా ఉండకపోయినా యిన్ని మాసములు తర్వాత అన్నిరంగాల లోనూ విమానాలు విజృంభింపచేసినట్లు వార్తలు వస్తున్నాయి. పూంచ్, నౌషేరా ప్రాంతము లలో ఉన్న శత్రుస్థావరాలను కొన్నింటిని సూచించిన తర్వాత వాటిపై దాడిచేసి విమానదళం ధ్వంసంచేసింది. శత్రువుల ప్రాంతాలలో కొండలోయలలోనూ అడవుల్లోనూ విమానాలు గుర్తించి నిప్పుపెట్టాయి. వారికి విపరీత నష్టం కలిగింది. కాశ్మీరు సంస్థాన సైన్యాలతో కలిసి ఇండియన్ సైన్యాలు కూడా ముమ్మరంగా పనిచేస్తున్నాయి.

సింధునుండి 8 లక్షల కాందిశీకులు

కరాచీ, మార్చి 15: సెప్టెంబరు 1947 నుండి ఇంతవరకూ సింధునుండి 8 లక్షలమంది ముస్లిమేతరులు ఇండియా భాగాలకు వచ్చారని, వీరిలో 3 లక్షలకు పైగా కథియవార్ రేవులకు పంపివేయబడినారని, మే 1948 జనవరి మధ్యనాటికి 3 లక్షలమంది ఇండియాకు పంపబడినారని, పాకిస్తాన్‌లో ఇంకా హైకమీషనర్ రక్షణాధికారి సలహాదారులున్నారని ... తెలియజేశారు.

మార్చి మొదటి భాగంలో 40,000 మంది శరణార్థులు ఇండియాకు వెళ్ళిపోయారు. ప్రవాహంగా వస్తున్న వీరిలో కథియవార్ రేవులు, బొంబాయిరేవులకు క్రిక్కిరిసి పోతున్నాయి, ఇకనుంచి సముద్రమార్గానగాక నేలమార్గాన ఇండియాలోని భాగాలకు వీరిని తరలించడానికి ప్రత్యేక రైళ్లను కూడ ఏర్పాటు చేయబోతున్నారు.

నిజాం సంస్థాన పరిస్థితులు

విద్యార్థుల అరెస్టు

(స్వకీయవిలేఖరి)

హైదరాబాద్, మార్చి 15: నేటిసాయంకాలం సుల్తాన్ బజారులో సత్యాగ్రహము చేయుచున్న 4 గురు విద్యార్థులను పోలీసులు అరెస్టుచేసిరి.

బొంబాయినుండి మున్షీ రాక

హైదరాబాదులోని ఇండియా ఏజెంటు జనరల్ శ్రీ కె. ఎం. మున్షీగారు బొంబాయినుండి విమానముమీద నేడు యిక్కడకు వచ్చిరి.

న్యాయవాదుల వృత్తి విరమణ

సంస్థానములో జరుగుచున్న అత్యాచారముల విషయమై ప్రభుత్వము అవలంబించుచున్న విధానమునకు నిరసనగా నాగర్, కర్నూలు, మహబూబ్‌నగరాలలోని న్యాయవాదులు తమ వృత్తిని కట్టిపెట్టుటకు నిశ్చయించిరి.

ఆంధ్ర విశ్వకళా పరిషత్‌నకు నిజాం విరాళం

ఆంధ్ర విశ్వవిద్యాలయములో ఏట్టు ప్రధాన మందిరమును నిర్మించుటకుగాను నిజాం నవాబు ఆంధ్ర విశ్వకళా పరిషత్‌నకు 2 లక్షల రూపాయలను విరాళమిచ్చిరి. ఈ మందిరమునకు తమ నామధేయము పెట్టవలసిందని నవాబు గారు కోరిరి.

ఇటిక్యాల్ స్టేషను మాస్టర్ అరెస్టు

ఇటిక్యాల్ స్టేషన్‌పై కమ్యూనిస్టులు జరిపిన దాడిలో వారికి సహాయము చేసినారని పోలీసులు స్టేషన్‌మాస్టరును అరెస్టు చేసిరి. అతనివద్ద కొన్ని ఆయుధములు దొరికినట్లు తెలియుచున్నది.

రాళ్లగుట్ట హత్యకేసు తీర్పు

రాళ్లగుట్ట హత్య సందర్భమున 8 గురు హిందువులు, ఒక రైతు పనిపై పెట్టబడిన కేసును సెషన్సుజడ్జి రాకి బిల్గిరామిగారు విచారించి మధ్యాహ్నములో 5 గురు నిరపరాధులని చెప్పుచు మిగిలిన నలుగురికి యావజ్జీవ కారాగార శిక్ష విధించిరి.

వర్తకుల తీర్మానం

హైదరాబాదు, సికందరాబాదులలోని వర్తకులు యిటీవల సమావేశమై ఇత్తెహాద్ ముస్లిమీన్ ప్రత్యేకసైన్యమైన రజాకార్ల కార్యకలాపములను నిషేధింపవలెనని ... బాధ్యతాయుత ప్రభుత్వమును స్థాపించవలెనని నిజాం ప్రభువునకు ఒక నివేదికను సమర్పించుటకు తీర్మానించిరి. ప్రతిపత్రం, ... అనివార్యముగా దుకాణములను మూసివేయుటకు తీర్మానించిరి.

మంత్రుల సమావేశం

నిజాంప్రభుత్వ మంత్రులు లాయక్ అలీ అధ్యక్షతన నేడు సమావేశమై ప్రభుత్వ జీతములతో పట్వారీలను నియమించుటకు నిశ్చయించిరి.

ఆస్ట్రేలియా హైకమీషనర్ రాక

ఇండియాలోని ఆస్ట్రేలియా హైకమీషనర్ ఇవాట్ మార్చి నేడు యిక్కడకు వచ్చెను. ఆతడు యిక్కడ కొన్ని రోజులు ఉండును.

సింహళ ప్రభుత్వ ప్రతినిధి రాక

ఔరంగాబాద్, మార్చి 15 సింహళ ప్రభుత్వ ప్రతినిధి శ్రీ డి. సిల్వాగారు నిన్న యిక్కడకువచ్చిరి. వారు యిక్కడ కొన్నిరోజులు ఉండెదరు. వ్యాపార విషయములను గురించి సింహళ ప్రభుత్వము హైదరాబాద్ ప్రభుత్వముతో త్వరలో సంప్రదింపులు జరుపునని సిల్వాగారు చెప్పిరి.

చేతిబాంబు ప్రేలుడు: 5 గురి మరణం

ఈ నెల 12 వ తేదీ సాయంకాలం వర్మానీకద్ద జరిగిన సేగాన్ నాగనాథ్ విగ్రహ ఊరేగింపుపై ఒక చేతిబాంబు విసరబడుటచే 5 గురు మరణించిరి, 330 మందికి గాయములు తగిలెను, అందులో 30 మందికి తీవ్రమైన గాయములు తగిలెను. దేవతా విగ్రహమును ఒక పల్లకిలో పెట్టి దాదాపు 15 వేల మంది ఊరేగింపు చేయుచుండగా ఊరేగింపు మధ్య అకస్మాత్తుగా ఒక చేతిబాంబు భయంకర శబ్దంతో ప్రేలినదని తెలిసింది. గాయములు తగిలిన వారికి వెంటనే వైద్యశౌకర్యములు అందచేయబడెను.

ఇత్తెహాద్ ప్రచారపత్రం

కామారెడ్డి, మార్చి 14: ఇచ్చట కి 9 మైళ్లదూరమున ఉన్న నారాయణదేవర కొండ్రామదులలో రథమునకు మొన్న ఉర్దులో వ్రాసిన ఒక కాగితము అంటించియుండెను. "హిందువులను చంపుము, లేదా ముహమ్మదీయులుగా మార్చుడు. ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌ను బలపరుచుడు" అని అందుండెను. ఈప్రచారము చేయునవారికోసం పోలీసులు యత్నించుచున్నారు. (స్వ. వి.)

కాంగ్రెస్ కార్యకర్తల అరెస్టుల పర్వం

సికందరాబాద్, మార్చి 15: తెలంగాణాలో కాంగ్రెస్ కార్యకర్తల అరెస్టులు ...

ప్రజారోగ్యశాఖ డిమాండు

మదరాసు అసెంబ్లీలో చర్చ

మదరాసు, మార్చి 16: మదరాసు అసెంబ్లీలో యీ దినం ప్రశ్నోత్తరాల సందర్భమున శ్రీ యస్. నాగప్పగారు ప్రభుత్వ స్పెషల్ ఆఫీసర్‌మీదను తాంబరం క్షయరోగ ఆసుపత్రి అధికారి డా॥ వాసుదేవరావుగారి పైనను చేసిన ఆరోపణలను గురించి ప్రభుత్వం విచారణజరిపి అవి నిరాధారమైనవని తీర్మానానికి వచ్చినదనియు సభ్యులు ఆరోపణలను సభలో చేసేముందు ఆ విషయాలనుగూర్చి నిజానిజములను బాగా నిర్ధారణగా తెలుసుకొనిచేస్తే మంచిదని సభానాయకుడు డా॥ పి. సుబ్బరాయన్‌గారు విన్నవించారు.

శ్రీ నాగప్పగారు తాను చేసిన ఆరోపణలు సరియైనవేయని ఋజువుచేయగలననియు, ప్రభుత్వంవారు వాటిని బాగా విచారణచేయకుండా సభ్యులు అనవసరంగా ఆరోపణచేయకూడదని చెప్పడం తగదనిరి.

మంత్రి: ఆ ఆరోపణలను మీరు బయట చేసి దానివల్ల ప్రతిఫలమును అనుభవించ సిద్ధపడుతారాయని శ్రీ నాగప్పను డా॥ సుబ్బరాయన్ గారు సవాలు చేసినారు.

నాగప్ప: సవాలు తీసుకొనేందుకు నేను సిద్ధమే. నా ఆరోపణలను సరిగా విచారణచేయవలెనని నేను ప్రభుత్వం వారిని ప్రశిసవాలు చేస్తున్నాను.

మహమ్మద్ ఇస్మాయిల్: సభానాయకుడీవిధముగ సభ్యులను బెదిరిస్తూ సవాలు చేయవచ్చునా?

స్పీకరు: ఇట్టి సవాలుచేయు ఆచారం పార్లమెంటులో పయికం ఉండేదనియు అక్కడ పిట్ కాలంలో పార్లమెంటు ప్రతిపక్షనాయకునకు ద్వంద్వయుద్ధానికి సవాలుచేసి నాడనియూ యిక్కడ చేసిన సవాలు అంతఘోరమైనది కాదనియు చెప్పిరి.

ప్రజారోగ్య శాఖడిమాండు

శ్రీ యస్. యం. ఆర్. సుబ్బరామన్ గారు ప్రజారోగ్యశాఖ డిమాండును బలపరుస్తూ తమ ప్రసంగమును సాగించిరి. ప్రజల ఆరోగ్యమును సరిగా కాపాడుటకు రోగులకు తగునైన చికిత్సా సౌకర్యములను ప్రసాదరావు, వేమూరి జగన్నాథరావు గారలు పొదిలి, సింగరేణిలలో ఉన్న నీటి తొందర లన్నిటిని ప్రభుత్వం జప్తుచేసి ... నాముపల్లి గ్రామాలలో ఎర్రాజి తిరుపతయ్య, ఏలూరు అనంతరామయ్య, కన్నాటి సుబ్బయ్య, ఎ. నారాయణరావు, ఏలూరి సీతయ్య, విపూరి వెంకయ్య, ఏలూరి నారాయణగార్ల ఆస్తులను జప్తుచేసిరి. వీరందరు ఇరంగలు సెంట్రల్ జైలులలో ఉన్నారు. ఆస్తి మొత్తం విలువ 15 లక్షలు ఉండునని అంచనా వేసిరి.

కమ్యూనిస్టుల అబద్ధప్రచారం

చెన్నపట్నం, మార్చి 15: నిజాం సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థగారు, ఇతర పక్షములవారు కొందరు, నిజాంప్రభుత్వ ప్రతినిధులు ఒకచోట సమావేశమైనారని, ఒక రాజీ కుదుర్చుకొన్నారని కమ్యూనిస్టులు చేయుచున్న ప్రచారము కేవలము నిరాధారమయినదని సంస్థాన కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘంవారు నేడు ఒకప్రకటన చేసిరి. సంస్థాన కాంగ్రెసు కొన్ని నిషేధాజ్ఞలు ... ఇట్టిసమావేశము జరగుటకు వీలులేదని. నిజముగ అట్టిది జరుగలేదని తాము గట్టిగ చెప్పగలరని ఇటుల కాంగ్రెసుకు అపకీర్తి కలిగించుటకు కమ్యూనిస్టులు చేయుచున్న దుష్ప్రచారమని వారు ఉద్ఘాటించిరి.

కమ్యూనిస్టులు, వరంగల్, నల్గొండ జిల్లాలలో విస్తృతముగ ప్రచారం చేయుచు ముగ్గురితరగతివారిని ప్రజా పోరాటమునకు మారుపేరు చేయు దౌర్జన్యచర్యలు సాగించుచున్నారని, కాంగ్రెసు వారిపైకూడ దౌర్జన్యము చేయుచున్నారని, ఇవి భూస్వామ్య శక్తుల నిర్మూలనకై జరుగు ప్రజాపోరాటమును పంపకపరచుటకు కాక బలహీన పర్చుటకే తోడ్పడునని, కనుక ఇకపైనను వారు ఇది గమనించి అట్టి చర్యలను మానుకొనవలెనని కమ్యూనిస్టులను హెచ్చరించుచు, ప్రజాభిలషితమైన బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకు నిర్విరామ కృషి చేయవలెనని కాంగ్రెసువారిని హెచ్చరించిరి.

'మతత్వమును పరిహరింపవలెను'

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ రాజాకార సంఘమున ఇతర విషయముల ... మతత్వమును పరిహరింపవలెనని ప్రజలకు హెచ్చరిక చేసిరి.

క్షయరోగ చికిత్సకై ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించవలెనని కోరిరి.

సేఠ్ అబ్దుల్ హమీద్‌గారు కోతను బలపరుస్తూ యీ ఆరోగ్యశాఖకు 6% మాత్రమే ప్రభుత్వం ... యున్నదనియూ అది యేమాత్రం చాలదనియూ చెప్పిరి. డా॥ రామచంద్రరావుగారు ప్రాథమిక ఆరోగ్య ప్రాథమిక దులకారణంగా నుండునట్లు రక్షించి నచ్చచెప్పవలెనని, ప్రతిజిల్లాఆసుపత్రిలలో రోగులచికిత్సకు అనుకూలమైన ఏర్పాట్లన్నీ యుండునట్లు చేయవలెననియు రోగాలు సంభవించకుండా నుండునట్లు చేయుటకు పారిశుద్ధ్య విషయాలను గమనించి ముందు జాగ్రత్తచర్యలు తీసుకోవాలనియూ కోరిరి.

జనాబ్ మజీద్, జిల్లాబోర్డులు, మ్యునిసిపాలిటీలు, చెన్నపురి కార్పొరేషన్—వీరిలో ఎవరూ, పారిశుద్ధ్యకార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించటం లేదన్నారు. ఈ సంస్థలకు ... ఎన్నికలు లేక, పెటిలో ని సభ్యులు తమకు లాభాలను సంపాదించుకోటంలో నిమగ్నులయి పోయారు పారిశుద్ధ్యం మాయమై పోయింది. విగ్యాన పాత్రులైన వ్యక్తులను పారిశుధ్యాన్ని తీవ్రంగా అమలు జరపటానికి నియమించి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని మజీద్‌గారన్నారు.

శ్రీ నటేశన్ ప్రజారోగ్యపు ఇంజనీరింగ్ (పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్) కాలేజి స్థాపించాలన్నారు.

అనంతపురం జిల్లాస్థితి

శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ అనంతపురంలో అన్ని వెనకబడి ఉన్నాయన్నారు. అనంతపురం హాస్పిటల్ చాలా అధ్వాన్నంగా ఉంది. గ్రామాలకు నీటి సప్లై కోసం కొంతవనం ప్రత్యేకించబడ్డా, దాన్ని రిక్షణావసరమైన చోట్లకు ఏటుకు వినియోగించకపోతే లాభంలేదు. అనంతపురం జిల్లాలో అనేకచోట్ల నీళ్లను కొనుక్కుంటారు, చాలా జిల్లాల్లో బావులు త్రవ్వినా తవ్వుకోవన్నా. రాయలసీమలో చాలా చోట్ల బావులను త్రవ్వుకోటానికి వీల్లేదు, ఒక్కసారి ఆరోగ్యమంత్రి అనంతపురం వెళ్లిచూస్తే, ఆ హాస్పిటల్ ఏ పరిస్థితుల్లో ఉందో తెలుస్తుంది. వందలకొలది మైళ్ల వరకు ఒక్క ఆసుపత్రికూడా లేదు. మదనపల్లి హాస్పిటల్ కొందరికి మాత్రమే కొన్ని పరిస్థితుల్లో చికిత్స దొరుకుతోంది. అనంతపురంకు ఏ కొద్దిచేసినా, మహాభాగ్యమనుకుంటాం. ఏదైనా సరేచేసి, మాకు కొన్నైనా సౌకర్యాలు కలిగించండని సంజీవరెడ్డిగారు కోరారు.

పి. వెంకటేశ్వర్లుగారు, మన రాష్ట్రంలో ఆరోగ్యపరిస్థితులు మెచ్చదగ్గవి లేనపుడు ప్రభుత్వంవారు ఈశాఖ గ్రాంటు తగ్గించుట ఆశ్చర్యంగా నుందిరి. కార్మికుల నివాసములకు ఎటువంటి కరుపాయాలు చేయవంతలేదని సూచించిరి. పట్టణములందు కార్మికులంతా ఆసంతృప్తి చెందే సమ్మెలు కట్టుచుండగా, కమ్యూనిస్టులు ప్రోత్సహించిరని నిందిస్తారు. గుంటూరులో స్థాపించిన వైద్యకళాశాల మూసివేయడం న్యాయంకాదని సూచించిరి. (మంత్రి: వైద్యకళాశాల యీ డిమాండు క్రిందరాదు)

కక్కనగారు ఆరవంలో ప్రసంగించుచు, గ్రామాలందు ప్రజల దుస్థితినిగూర్చి వర్ణించి చెప్పిరి.

మంత్రి ఎ. బి. షెట్టిగారు చర్చకు బదులుచెప్పుచు, ప్రజారోగ్యానికి ఎక్కువ ఖర్చు చేయాలనే విమర్శకులంతా కోరిరనియూ, చెన్నాగమా చెప్పినట్లు ఉపయుక్తమగు పని చేయించుటకు కొందరు సభ్యులు అతిశీఘ్రంగా మాట్లాడిరనియూ తెలిపిరి. రాష్ట్రాదాయాన్ని బట్టి, యితర శాఖలకు అవసరాన్ని బట్టి, యీశాఖకు డబ్బు తక్కువదనియూ, వ్యక్తిసాయం, విద్య, ప్రజారోగ్యశాఖలందు ఏది ముఖ్యమయినది ఏది ముందు చేయాలన్న విషయంలో భిన్నాభిప్రాయాలుంటాయి కనుక ప్రభుత్వంవారు ఉన్న డబ్బు పంపకంచేయనున్నది చాలకష్టం. మద్యనిషేధం కూడ ఆరోగ్యశాఖగానే ఎంచవచ్చును. మద్యనిషేధాన్ని నిరసించిన నటేశన్‌గారు గమనించాలి. గ్రామసీమలందు నీటివసతుల గూర్చి సభ్యులుచెప్పిరి. అవి జిల్లాలో కూడ పరమని నేను అంగీకరిస్తాను 4 డ్రెయినేజి స్కీములు ప్రారంభమయినవి. 16 నివారణయందున్నవి నిపుణులను పనివారు, యంత్రసామగ్రి లభించనందున పని ఆలస్యమగుచున్నది. నీటివసతులు స్కీముల గూర్చి కమిటీ నివేదికపై ప్రజాభిప్రాయం చేరింది అన్ని పూర్తి నిబారింపబడును. మలేరియా నిరోధం ఆరటు లోయలందు, వయనాడు వ్యాపించకుండా చాల జయప్రదంగా జరిగింది.

రాయలసీమలో నీటివసతిపాయాల గూర్చి ఎక్కువ శ్రద్ధవహించవలని జిల్లాకలెక్టరులకు ఆదేశాలు ... చేసిరి. ... సిరోధకార్యక్రమ పాశ్చాత్య దేశాలలో కాగలిగినది మన దేశంలో కూడ అట్లు చేయగలం, కాని వ్యయసాధ్యం కావాలి. ప్రజల ఆరోగ్యప్రచారం ... యియుట అవసరమేనని అంగీకరించెను. ప్రచారపు సంస్థలు ... చేసిరి. ... పరిపాలించు ... ఉపసంహరించుకొనుమని ... కోరగా వా ... లు కోలిపోయిన. డిమాండు అంగీకరించబడెను. సభవారు భోజనార్థము లేచిరి.

శ్రీశైలం రోడ్డు నిర్మాణం

చెన్నపట్నం, మార్చి 16: శ్రీ శివశక్తి వెంకటసుబ్బయ్య, శ్రీశైలానికి మోటారు పోవుటకు రోడ్ నిర్మాణం ప్రభుత్వంవారు తలపెట్టబోవుచున్నారా అని అడిగారు. నేటి ఉదయం శాసనసభా ప్రశ్నకాలంలో, మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ప్రత్యుత్తరమిస్తూ ఆవిషయమై పరిశోధన జరిగినదని, కాని వెంటనే నిర్మాణాన్ని ప్రారంభింప సాధ్యంకాదని చెప్పారు. జరిగిన పరిశోధనపై మంత్రిగారు ఈక్రింది వివరాన్ని తెల్పారు: శ్రీశైలం దేవాలయానికి వెళ్లే యాత్రికుల సౌకర్యముకొరకు మాత్రమే యీ రోడ్డు నిర్మాణం ముఖ్యమని తోచుచున్నది. ఆప్రదేశము గ్రామాలు లేక ... యాత్రికుల యాత్రకు తగినదిగా గాని లేకపోవడమే కాకుండా అనారోగ్యముగాకూడా నున్నదని తెలుపబడుచున్నది హైవేస్‌శాఖవారి అభిప్రాయంలో పయిసం యీపని తక్షణమే నిర్వహించవలసిన అవసరం కన్పించలేదు. యుద్ధానంతర పథకాల పనులనిమిత్తం మొదటి అయిదేండ్లకు కర్నూలుజిల్లాకు రూ 10.5 లక్షలు జిల్లాబోర్డు, గ్రామాల రోడ్డు నిర్మించేందుకు బహుశా యివ్వడమగును. అయితే రోడ్డు వెంటనుండి పీచేరువరకు ప్రస్తుతం ఆలయస్థాను వ్యయపడుటకు రూ 1.32 లక్షలు, పీచేరువునుండి శ్రీశైలంవరకు ఘాట్‌రోడు నిర్మాణమునకు రూ 4½ లక్షలు మొత్తం రూ 5.82 లక్షలు పట్టవచ్చునని అంచనా వేయబడియున్నది. దాదాపు 6 లక్షలరూపాయలు మొదటి అయిదేండ్ల గ్రాంటునుండి యీ రోడ్లకు ఖర్చుపెట్టినచో యితరరోడ్ల నిర్మాణకార్యక్రమములకు భంగం కలగును. కనుక ఈ రోడ్డు నిర్మాణకార్యమును అయిదేండ్ల తరువాత 6వ సంవత్సరంనుండి 15 సంవత్సరాలవరకు జరిగే పనులలో చేర్చుటకు ప్రభుత్వం ఆలోచించగలదు.

శ్రీ నీలం సంజీవరెడ్డి: కొన్నాళ్లకే అక్కడ ప్రయాణీకులు ఆరోడ్డులోనే జరిగిన అపాయం మూలంగా మరణించారు. మనుష్యులు చచ్చిపోతున్నా కూడా, ఈ రోడ్డు నిర్మాణం ఆవశ్యకంగా కనపడుటలేదా?

మంత్రి: యాత్రికులు సంవత్సరానికొకసారి ఇక్కడ ప్రయాణం చేస్తారు. కాని జిల్లాబోర్డుకు అవసరమైన అనేక ఇతర కార్యక్రమాలున్నాయి.

జనాబ్ హమీద్‌ఖాన్: ఇతర అవసర కార్యక్రమాలేమిటి?

మంత్రి: గ్రామాలకు సంబంధించిన ఇతరరోడ్లు.

జనాబ్ సలాం: శ్రీశైలం అంత పెద్ద క్షేత్రమైనప్పుడు, ఈ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోకూడదా?

మంత్రి: జిల్లాబోర్డువారైతే వెంటనే ప్రారంభిస్తారు. రాష్ట్ర ప్రభుత్వమైతే కొంత ఆలస్యం అవుతుంది.

శ్రీ రాఘవయ్య: ఇక్కడ 9000 మంది చెంచులున్నారు వారికీ రోడ్లు అవసరం.

మంత్రి: వారికి మాత్రమే కాదు. ఆ రోడ్డు వెంటపోయే అందరికి అవసరమే.

శ్రీ సంజీవరెడ్డి: ఆర్థిక మంత్రిగారిని డబ్బుకోసం అడిగి, వెంటనే రోడ్డును ప్రారంభించవచ్చు కదా?

శ్రీ గోపాలరెడ్డి: మా జిల్లా నెల్లూరి ఆ చోటుకు వెళ్లవచ్చు ప్రతివారు ఉంటారు. (నవ్వు)

శ్రీ నాగప్ప: యాత్రికులపై పన్ను వసూలుచేసి రోడ్డు బాగుచేయించరాదా?

మంత్రి: చేసే ప్రశ్నే కొంచెం.

శ్రీ పట్టాభి రామయ్య: ఇది మహాక్షేత్రం—యాత్రికులపై పన్ను వేయడమ్ అన్యాయం.

మంత్రి: ఆ ... ప్రశ్నకు ప్రత్యుత్తర మివ్వలేదు. (నవ్వు)

వెంగళపల్లి చెరువు మరమ్మతు

శ్రీ శివశక్తి వెంకటసుబ్బయ్య వెంగళంపల్లి చెరువుమరమ్మతు విషయమై అడిగిన ప్రశ్నకు మంత్రి భక్తవత్సలం, ఆ చెరువుకు సంబంధించిన అయకట్టుదార్లు తమకు మరమ్మతు అవసరాన్ని తెలిపారన్నారు, మరమ్మతుకు సంబంధించిన పరిశోధనలు జరిగాయి కాని తగినంత చర్యను తీసుకోలేదు ఎందుకంటే, మెట్టుపల్లి చెరువు దీనికన్న నీటివసతి కొరతవడుతుందని మంత్రిచెప్పారు.

గాంధిస్మారక నిధి

న్యూఢిల్లీ, మార్చి 15: గాంధి జాతీయ స్మారకనిధికి ప్రావిన్సు 10 రోజుల జీతాన్ని విరాళంగా ఇవ్వవలెనని ఏ. ఐ. సి. సి. చేసిన తీర్మాన ప్రకారం పశ్చిమ బెంగాల్ గవర్నరు సి. రాజగోపాలాచారిగారు రు 1197-13-0 పంపారు. సి. ఆర్. మిలిటరీ సెక్రటరీ సంతకంతో చెక్కు అందింది. యు ప్రె

కడప ఎలక్ట్రిసిటీస్కీము ప్రభుత్వ నిర్వహణం

మద్రాసు, మార్చి 16: కడప ఎలక్ట్రిసిటీ స్కీమును ప్రభుత్వము స్వయముగా నిర్వహించ నిశ్చయించిరి. ఇందుకు రూ 8 లక్షలు ఖర్చు అగును.

"బ్రాడ్‌కాస్టింగ్‌ను ఒక ప్రత్యేక అర్ధాధికార సంస్థ పరంచేయడం మంచిది"

అధినివేశ శాసనసభలో నెహ్రూ ప్రకటన: విదేశాలలో భారతప్రభుత్వ ప్రచారంపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 15: విదేశాల్లో మనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని అరికట్టి, యదార్థ విషయాలను ఆ దేశాలకు తెలియజేసే నిమిత్తం, అనుసరించవలసిన మార్గాలను అధినివేశ శాసనసభ యీ వేళ చర్చించింది. మన రేడియో బ్రాడ్‌కాస్టింగ్ నిర్వహణాన్ని గురించీ, ప్రజలకు ఉపయోగించే విధంగా రేడియో కార్యక్రమాల్లో చేయవలసిన మార్పులను గురించి కూడా కేంద్ర శాసనసభ చర్చించింది.

బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషను పద్ధతిన కొంతవరకు స్వాతంత్ర్యం కలిగి వ్యవహరించునట్లుగా బ్రాడ్‌కాస్టింగ్ శాఖను సంస్కరించడం అవసరమని పండిత నెహ్రూ విమర్శలకు సమాధానమిస్తూ చెప్పారు.

అమెరికాలో అజ్ఞానం

అమెరికా మొదలైన దేశాలలో మన దేశాన్ని గురించి ఎటువంటి అపోహలూ, అజ్ఞానమూ ప్రబలివున్నవో వివరిస్తూ శివరావుగారు ప్రచారావశ్యకతను ఈ క్రింది విధంగా వివరించారు:

"విదేశాలలో మననిగురించి ఎన్నో అపోహలూ, అజ్ఞానమూ ప్రబలివున్నవి. అమెరికావంటి దేశంలో, అన్నీ తెలిసివుండవలసిన పత్రికా రచయితలకు, అందులో భారతదేశ వ్యవహారాలన్నీ తెలుసని అనిపించుకుంటున్న ప్రముఖులకే, మన దేశాన్ని గురించి ఏమీ తెలియదు. అటువంటి 'భారత వ్యవహారాలలో నిపుణుడు' ఒకరు నన్ను 'భారతదేశంలోని బౌద్ధుల్లో ముస్లిములు ఎంతమంది?' అడిగారు. లార్డు వేవెల్ భారత నాయకులను సమావేశపరచిన విషయాన్ని ఒక శాన్‌ఫ్రాన్సిస్కో పత్రిక 'ఇండియా వైస్రాయి వేవెల్ తెల నాయకులను పిలిపించుట' అని ప్రకటించింది. ఈ రెండువిషయాలు మననిగురించి అమెరికాకు ఎంత తెలుసో వివరిస్తున్నవి.

కాబట్టి విదేశప్రచారం అత్యవసరం. విదేశాంగ శాఖకు ఒక ఉపశాఖను ప్రత్యేకంగా విదేశప్రచారానికి నియమిస్తామని ప్రధాని లోగడ ప్రకటించాడు. దానికన్నా కూడా విదేశాలలో ఉన్న మన రాయబారి కార్యాలయం ప్రతిదానిలోనూ పబ్లిక్ రిలేషన్సు శాఖను స్థాపించటం ఉత్తమమైనపద్ధతి. ప్రతిరాయబారి కార్యాలయంలోనూ మన దేశవిషయాలను తెలియజేసే సమగ్రమయిన గ్రంథాలయం, గొప్ప గొప్ప ప్రాచీన వస్తువు, ఫోటోలు, చేతికిర్రేమల వల్లా, యంత్రపరిశ్రమల వల్లా, తయారయిన వస్తువులూ ఉంచితే చాలాబాగా ఉంటుంది.

ఇతర దేశాలదుష్ప్రచారం

అంతేగాక విదేశసంస్థలు మననిగురించి దుష్ప్రచారం చేస్తున్నవి. అమెరికాలో బ్రిటిషుఇన్ఫర్మేషన్ సర్వీసువారు పాకిస్తాన్ తరఫున ప్రచారం చేస్తున్నారు. వారు ఇండియానుగురించికూడా అమెరికనులకు ఏవేవో తెలియజేస్తున్నారు. మన వార్తాసంస్థలు విదేశాలలో లేకపోవటంవల్ల మనకు సరైనవార్తలే రావటంలేదు. ప్రస్తుతం అమెరికాలో బాగా అమ్ముడుపోయే గ్రంథం పండిత నెహ్రూగారియొక్క 'డిస్కవరీఆఫ్‌ఇండియా' కాదు, గాంధీ మహాత్ముని గ్రంథమూ కాదు. టి. ఎ. రామన్ అనే మద్రాసు వ్రాసిన గ్రంథం. దానిప్రతులను లక్షలాదిగా అమెరికన్ సైనికులకు పంచిపెట్టారు."

రేడియో కార్యక్రమాలు

"రేడియో కార్యక్రమాలను గురించి కమలాచౌధురీ, సుమ్మిరిదులు దుర్గాబాయి గార్లు మాట్లాడారు. ప్రస్తుత కార్యక్రమాలు గ్రామస్థులకు విద్యాబోధ చేయటానికి ఉపయోగపడటం లేదనీ, కార్యక్రమాల్లో ఇంగ్లీషుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతున్నదనీ, కమలాచౌధురీ అన్నది. దుర్గాబాయిగారు మాట్లాడుతూ రేడియో కార్యక్రమాల విషయమై ఒక నిర్దుష్ట విధానం అవసరమనీ, రోజుకు 2 ఇంగ్లీషు వార్త ప్రసారాలు చాలనీ, రాష్ట్రీయ వార్తలకు ఎక్కువకాలం ఇవ్వాలనీ అన్నది.

నజీరుద్దీన్ అహమ్మదుగారు విదేశాల్లో మన సొంత వార్తా సంస్థలను నెలకొల్పాలన్నారు.

ప్రధాని జవాబు

ప్రధాని నెహ్రూ చర్చకు జవాబు ఇచ్చేముందు జెకోస్లవేకియా విదేశాంగ మంత్రి మరణానికి సంతాపాన్ని ప్రకటించాడు. ఆయన చర్చకు ఈ క్రింది సమాధానం ఇచ్చాడు.

"కిందటి సారి విదేశాంగ విధానంపై కేంద్ర శాసనసభ చర్చిస్తున్నప్పుడు, శివరావుగారూ, నేనూ, అమెరికాలో బ్రిటిష్ ప్రచారసంస్థ పాకిస్తాన్ తరఫున ప్రచారం చేస్తున్నదన్నాము కాని అటువంటిదేమీ జరగటం లేదని బ్రిటిష్ ప్రచారశాఖాధికారి ఆక్షేపణ తెలియచేశాడు ఈ విషయంలో నిజానిజాలు ఏమైనప్పటికి ఆయన ఆక్షేపణను మనం అంగీకరించాలి కాని బ్రిటిష్ ప్రచారకసంస్థ వారి దృక్పథాన్ని తెలియచేసే ఒక అంశం చెపుతాను. కాశ్మీరుపైకి దుండగీన్సు దాడి "సివిల్ తగాదా" అనే అది ఇండియాలో జేసినది. కాని ఇండియాలో చేరటంవల్ల కొండజాతులు ఆవేశం తెచ్చుకొని దాడి చేశారని బ్రిటిష్ ప్రచారసంస్థ ప్రచారం చేసింది.

ప్రచారం విషయమై శివరావుగారు సూచించిన అంశాలను శ్రద్ధగా ఆలోచిస్తాము.

బ్రాడ్‌కాస్టింగ్

భారత రేడియో బ్రాడ్‌కాస్టింగ్‌ను నిర్వహించటంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని అనుసరించటం మంచిదని నాకు తోస్తున్నది. అంటే బ్రాడ్‌కాస్టింగు నిర్వహణానికి ప్రభుత్వశాఖను ఉంచేబదులు పరిమిత స్వాతంత్ర్యం ఉన్న ప్రత్యేక అనధికార సంస్థకు వదలాలి. ప్రభుత్వం దానిమీద అజమాయిషీ చేస్తూ వుంటుంది ఈ పద్ధతి మనదేశంలో కూడా అనుసరించ తగ్గదని నా అభిప్రాయం. బ్రాడ్‌కాస్టింగ్ విషయమై నియమించవలసిన సలహాసంఘాలు కొన్ని రాష్ట్రాల్లో సరిగా పనిచేయనందుకు విచారిస్తున్నాను. భాషలస్థానం, అవలంబించవలసిన భాషావిధానం మొదలైన వాటిని నిపుణుల సంఘ నిర్ణయానికి వదిలి వేయమని కోరుతున్నాను."

ప్రతిపాదనలన్నీ ఉపసంహరించబడినవి. పశోంశాఖ, దాని అనుబంధశాఖల గ్రాంట్లన్నిటికి కేంద్ర శాసనసభ ఆమోదించింది సభ తిరిగి రేపు సమావేశమవుతుంది.

షిల్లాంగ్‌లో పెద్ద అగ్నిప్రమాదం

షిల్లాంగ్, మార్చి 14: షిల్లాంగ్ వ్యాపారకేంద్ర ప్రాంతమైన ఫాల్టన్‌బజారులో నేటిఉదయం సంభవించిన అగ్నిప్రమాదం వలన అనేకలక్షల రూపాయల ఆస్తినష్టమైనట్లు అంచనా వేయబడినది. జననష్టమేమీలేదుగాని చాలా వసువులు భస్మీభూతమైనట్లు, వందలకొద్ది ప్రజలు నిరాశ్రయులైనట్లు తెలుస్తున్నది. అగ్నికారణం తెలియలేదు. ఆర్పటానికి ఎన్ని ఇంజనులువచ్చినా శక్యంకాలేదు.

"ఇండియాలో ఏటంశక్తి పరిశోధన జరగాలి"

కలకత్తా, మార్చి 15: "ఏటమ్‌శక్తి పరమాణుయుగం" అనే శీర్షికక్రింద నేడు ఉపన్యసిస్తూ పరమాణుశక్తినిగూర్చి ఇండియాలో సత్వర పరిశోధనలు జరగాలని డా॥ మేఘునాధ సాహాగారు ఉద్ఘాటించారు. పరమాణుశక్తి ఉత్పత్తికి కావలసిన ముడిపదార్థాలన్నీ ఇండియాలో అధికంగా వున్నాయనీ, అయితే ఉత్పత్తికి ముందు దేశంలోని వివిధ కేంద్రాలలో పరిశోధనలు జరుపవలెననీ ఆయన అన్నారు.

"ఏటమ్‌శక్తి ప్రజలలో అనవసరభయాన్ని కల్పించింది. శాంతిమార్గాలలో ఉపయోగించినట్లయితే, ప్రపంచమంతా నందనవనంగా మారుతుంది. ప్రజలజీవన ప్రమాణం హెచ్చవుతుంది. ముఖ్యంగా ఇండియాలో ఏటమ్‌శక్తికి చాల మంచి భవిష్యత్తు అవకాశమున్నది. ఈ శక్తి ఉత్పత్తికి కావలసిన "థోరియమ్" తిరువాన్కూరులో దొరుకుతుంది. "యురేనియమ్" గనులు గయా, మాంఘీర్, రాజపుత్రస్థానము, నేపాల్, ఇంకా ఇతర మద్రాసు జిల్లాలలో దొరుకుతుంది. వీనిని మనం సక్రమంగా ఉపయోగించుకొన్నట్లయితే తక్కిన దేశాలతోపాటు మనంకూడా అతిత్వరలో పురోగమించ గలము." అని డాక్టర్ సాహా చెప్పారు.

యన్. జి. అయ్యంగార్ ఉపన్యాసం

(1-వ పేజీ తరువాయి)

వహిస్తున్న అగ్రరాజ్యాలు ఈ ప్రమాదాన్ని గుర్తించి, జాగరూకతతో ప్రవర్తించగలవనీ, ముందుగా ఇటువంటి ప్రమాదానికి అవకాశం లేకుండా పరిస్థితులను చక్కబెట్టగలరనీ, హృదయ పూర్వకంగా ఆశిస్తున్నాను. ఈ ఆశ నిరాశగా పరిణమించే యెడల సమితి పునాదుల కంటా దెబ్బతిని పోతుందని హెచ్చరించ గోరుతున్నాను. గాంధీమహాత్ముని నేతృత్వాన శాంతి అహింసల ననుసరించిన భారతదేశానికి, ఇంతకన్న సంతాపకరమైన సంఘటన మరొకటి ఉండబోదు.

ఇండియా పాకిస్తాన్ల వివాదనుగురించి డేలిస్సన్ చేసిన మరోప్రశ్నకు అయ్యంగారు ఇలా సమాధానం ఇచ్చారు:—

ఆగస్టు 15 తరువాత స్వదేశ సంస్థానాలన్నీ రాజ్యాంగ దృష్ట్యా స్వతంత్రమైపోయినవి. కాని సంస్థానాలన్నీ ఇండియాలోనో, పాకిస్తాన్‌లోనో చేరిపోవాలని మాజావాణిగా తెలియబరచటం అయింది. ఈ కోరిక ప్రకారం ఒక్క కాశ్మీర్ హైదరాబాదుల తప్ప, మిగతా సంస్థానాలలో చాలవరకు అన్నీ, ఇండియాలోనో పాకిస్తాన్‌లోనో చేరి పోయినవి. ఏ అధినివేశంలో చేరాలి అన్న విషయమై వివాదవస్తే, అది ప్రజాభిప్రాయాన్ని బట్టి నిర్ధారణ చేయాలనీ, ఇందుకు సంస్థానంలో ప్లెబిసైట్లో రెఫరెండమో జరుపవలెననీ, భారత ప్రభుత్వం ఒక విధానం సూచించింది. దేశ విభజనానంతర, కాశ్మీర్‌లో ఒక వర్గం మహారాజా 'నిరంకుశ' పరిపాలనకు వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించింది. దీనినొక సాకుగాతీసుకొని పాకిస్తాన్ కాశ్మీర్‌ను బలవంతాన తనలో చేర్చుకోడానికి ఎత్తులు వేయసాగింది పాకిస్తాన్ ప్రభుత్వం కాశ్మీర్ సంస్థానాధిపతిని అనేకవిధాల ఒత్తిడిచేసింది; కాని అది ఫలించక పోయేసరికి, పశ్చిమోత్తర సరిహద్దునఉన్న కొండజాతులను కాశ్మీర్ మీదికి దండయాత్రకు పురికొల్పారు. వేలకొలదిగా దుండగులు నిరాయుధులైన ప్రజలపైబడి నానావిధ అత్యాచారాలు సాగించారు. పల్లెలను పట్టణాలను కొల్లగొట్టారు; స్త్రీలను చెరిచారు. శిశువులను చిత్రవధచేశారు. అనేకమంది స్త్రీలను బజార్లలో అమ్మకానికి కూడా పెట్టారు. ఇక కొలదికాలంలో శ్రీనగర్‌మీదికి కూడా దుండగులు వచ్చి పడే ప్రమాదం ఏర్పడింది. అటువంటి పరిస్థితిలో కాశ్మీర్ మహారాజా, సంస్థానంలోని అత్యధిక సంఖ్యాబలంగల ఒక రాజకీయ పక్షంయొక్క ముస్లిం నాయకుని అంగీకారంతో ఇండియాలో చేరడానికి భారత ప్రభుత్వాన్ని అనుమతి వేడుకొన్నాడు. కాశ్మీర్ ప్రజలపై స్వాతంత్ర్యాపహరణకై దుండగీన్ను జరుపుతున్న ఈ కుటిల ప్రయత్నాన్ని భగ్నం చేయటం తమ విధి అని భారత ప్రభుత్వం భావించి వెన్వెంటనే, కాశ్మీర్‌ను చేర్చుకోవడానికి అంగీకారం సూచించింది. అయితే శాంతి పరిస్థితులు ఏర్పడగానే, అంతర్జాతీయ సంస్థ పర్యవేక్షణకింద ప్లెబిసైట్ జరపడానికి అనుమతించాలని భారత ప్రభుత్వం కాశ్మీర్ సంస్థానాధిపతిపై ముందుగానే ఒకషరతు విధించింది. మేము ఇటువంటి షరతు ఒకటి విస్పష్టంగా విధించినప్పటికీ, పాకిస్తాన్ అధికారులు ప్రజలు దురాక్రమణదారులకు సహాయం చేయడం విరమించలేదు. దుండగీన్లు పాకిస్తాన్ భూభాగాన్ని తమ యుద్ధచర్యలకు మూలస్థావరంగా ఉపయోగ పెట్టుకుంటున్నారు; భారతసేనలు వెంబడించినప్పుడు దుండగీన్లు పాకిస్తాన్‌లో వచ్చి తలదాచుకుంటున్నారు. గత డిసెంబర్‌లో, పాకిస్తాన్‌లోకి ప్రవేశించి అయినా దుండగుల మూలస్థావరాలను తుడిచిపెట్టక పోతే, భారతీయసేన నగ్గలేదేమోనన్నంత ప్రమాద పరిస్థితి ఏర్పడింది. కాని ఇండియా ఐక్యరాజ్యసమితిలో సభ్యరాలై ఉన్నందున, పాకిస్తాన్‌తో సంఘర్షణకు దిగే ముందు, భద్రతామండలికి ఈవిషయమై ఫిర్యాదుచేయడం ఉచితమని నిర్ణయించుకున్నది. పాకిస్తాన్ తన పొరుగున ఉన్న ఒక సభ్యరాజ్యంతో, అంతర్జాతీయమర్యాదలను అనుసరించి ప్రవర్తించవలసినట్లుగా ప్రవర్తించడంలేదనీ, తన భూభాగంగుండా దండెత్తుతున్న దురాక్రమణదారులకు పాకిస్తాన్‌వల్ల వివిధమైన సహాయము లభించకుండా చూడవలసిందని భద్రతా మండలికి భారతప్రభుత్వం ఫిర్యాదు చేసింది ఈ ఫిర్యాదులో ఉన్నఅంశాలు అయదార్థమని పాకిస్తానుకూడా పూర్తిగా నిరాకరించలేదు. కాశ్మీర్‌లో తమ సజాతీయులు అనుభవిస్తున్న బాధలు చూడలేక కొండజాతివారు సహాయార్థం వెళ్తుంటే, అందులో తప్పేమున్నదని, పాకిస్తాన్‌ప్రభుత్వం తన వైఖరిని సమర్థించుకో జూచింది. పైపెచ్చు, కాశ్మీర్‌ను తనలో చేర్చుకోడానికి ఇండియాయే బలప్రయోగం చేసున్నదనికూడా ప్రత్యారోపణ చేసింది కాశ్మీరు సమస్య భద్రతామండలి ఎదుట చర్చకు వచ్చి రెండున్నరనెలలు కావస్తున్నప్పటికీ భద్రతామండలి తన ప్రాథమిక కర్తవ్యాన్ని ఇంకా నిర్వర్తించలేదు. యుద్ధ విరమణానంతరం ఆలోచించవలసిన విషయాలపై ఇప్పట్నుంచీ అనవసరంగా చర్చలకు దిగి వృథాకాలక్షేపం చేస్తున్నది. ఇప్పుడు, ప్లెబిసైట్ ఏవిధంగా జరపాలి అన్న విషయం మీద ప్రధానంగా చర్చలు జరుగుతున్నవి కాశ్మీర్‌లో ఉన్న ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వాన్ని మార్చివేయాలని పాకిస్తాన్ పట్టుపడుతోంది; ఈ విషయంలో ప్రజల యొక్కయూ సంస్థానాధిపతియొక్కయూ అభీష్టం ప్రకారం మే నడుచుకోవాలనీ, ఈ ప్రభుత్వాన్ని తొలగించడానికిగాని, ఆప్రభుత్వాన్ని పెట్టడానికిగాని బైటివారికి అధికారం లేదనీ ఇండియా వాదిస్తున్నది ప్లెబిసైట్ నిర్వహణలో భద్రతామండలికి సంపూర్ణ స్వేచ్ఛ ఇవ్వబడుతుందని ఇండియా హామీ ఇస్తోంది."

ఇండియా నూతన రాజ్యాంగాన్నిగురించి ప్రస్తావిస్తూ, గోపాలస్వామి అయ్యంగారు ఇలా అన్నారు:—"వివిధదేశాల రాజ్యాంగాలలోని ఉత్తమమైన అంశాలను గ్రహించి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వాటిని సవరించుకొని మా రాజ్యాంగంలో చేర్చడానికి ప్రయత్నించాము. అనేక సందర్భాలలో బ్రిటిష్ పార్లమెంటు ప్రజాస్వామ్య సూత్రాలనే మా రాజ్యాంగానికి మాతృకగా పెట్టుకొన్నాము. అధ్యక్షుని ఎన్నిక, సుప్రీమ్ కోర్టు అధికారాలు మొదలైన కొన్ని విషయాలలో అమెరికా రాజ్యాంగాన్ని సమానాగా తీసుకున్నాము.

ప్రభుత్వం, అవలంబించవలసిన విధానాన్ని స్థూలంగా నిర్వచిస్తూ రాజ్యాంగంలో కొన్ని సూత్రాలు పొందుపరచబడినవి; ఈ సూత్రాలు నాదృష్టిలో చాలా ప్రధానమైనవి. సాంఘికంగాను, ఆర్థికంగాను, రాజకీయంగాను ప్రజల దరికి న్యాయం జరగించాలన్నదే ఈ నిబంధనల సారాంశం."

శ్రీ గాడ్గిల్ హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

స్తుకందు ప్రత్యేక ప్రాతినిధ్యము గల సంస్థానములుగా పరిగణింపబడును. అవి ప్రత్యేకముగా ఇండియా ప్రభుత్వమునందు అంతర్భాగములుగా ఉండగోరేయెడల ఇండియాప్రభుత్వము అందుకు ఆక్షేపణ చెప్పజాలదు. మాళవ, బుందేలఖండు సంస్థానములిటువంటివే. వానిలో గ్వాలియరు, ఇందూరు రీవాచేర్పరు. ఈ సంస్థానములలోని ప్రజలు ఏవిధముగా నిర్ణయించెదరో అవిధముగా జరుగగలదు. ప్రజాభిమతములను ధిక్కరించుటకు వీలులేదు.

మాళవరాజ్యంలో గ్వాలియరు సంస్థానం, ఇందూరు సంస్థానం చేరెను. ఆల్వారుసంస్థానము మత్స్యరాజ్యములో చేరును. రీవాసంస్థానం, బుందేలఖండులో చేరును. ఈరీతిగా సంపుటి చేయబడిన క్రొత్త రాజ్యాంగ విధాన [illegible] చేర్చబడును. మిగిలిన సంస్థానములను స్వతంత్రపరిపాలిత సామంత రాజ్యములుగా ఉంచడబడును. కాని ఆసంస్థానములలోని ప్రజలుగాని సంస్థాన అధిపతులుగాని అన్యథా కోరేయెడల వారి యిష్టానుసారము జరుగును.

ఇక హైదరాబాదు సమస్యనుగూర్చి కొలదిగా చెప్పవలసియున్నది. దాని విషయంలో మూడు ముఖ్యాంశములు కలవు. బ్రిటిషువారు తమ సార్వభౌమాధికారమును వదలుకొని వెళ్లిపోవుచు అనేక చిక్కులను మనకు కల్పించిరి. అచట బ్రిటిష్‌వారి వశమందుండిన విమానాశ్రయమును, రెసిడెంటుకోఠీసుభవనమును కంటోన్మెంటును తిరిగి నైజామునకు యిచ్చివేసి వెళ్లిపోయిరి. అచటనుండే ఇండియాప్రభుత్వ సేనలను కూడా అచటినుండి తొలగించుటకు నైజాముకు వాగ్దానం చేయబడెను. కాని గత నవంబరు 29వ తేదీని ఇండియా ప్రభుత్వముకు ఒడంబడికను నైజాముతో చేసికొనెను. ఈ తరహా హైదరాబాదు సంస్థానము ఇంకను ఇండియా ప్రభుత్వములో సన్నిహిత సంబంధము కలిగి యుండుటకు సిద్ధపడగలదని అప్పుడు సర్దారు పటేలుగారు తమ నమ్మకము వెల్లడించియుండిరి. హైదరాబాదు సంస్థానము ఇండియా గవర్నమెంటులో చేరియుండవలెనని యే హైదరాబాదు సంస్థాన ప్రజలున్నూ కోరుచున్నారు.

పైచెప్పిన ఒడంబడికను అమలుపరచుటకు నిజాము ప్రభుత్వము శ్రద్ధవహించుటలేదు. ఈ తగాదా విషయములగూర్చి ఇటీవల నిజాంప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులు ఇండియా ప్రభుత్వము జరిపి యున్నది

ఈ సందర్భములో మూడు ముఖ్యాంశములు గమనించదగి యున్నవి. నైజాము ప్రభుత్వాధికారులు సరిహద్దులను దాటివచ్చి కొన్ని అక్రమ చర్యలను జరుపుచున్నారు ఈ సంఘటనలను సంఘర్షణలను శాంతింపజేయనియెడల దక్షిణ భారతదేశమునకు శాంతి సౌఖ్యము ఉండజాలవు. ఈ సంఘర్షణములను నిరోధింపని యెడల నిజాముప్రభుత్వముతో ఇండియా ప్రభుత్వానికి సామరస్యము సఖ్యత వృద్ధి కాజాలదు. ఈ అక్రమచర్యలను నష్టపరిహారముల నిచ్చినంతమాత్రమున ప్రయోజనము లేదు. పరిస్థితులు విషమించకపూర్వమే నైజాముప్రభుత్వము యీ సంఘర్షణలను అరికట్టవలెనని నైజాముప్రభుత్వ ప్రతినిధులకు స్పష్టముగా తెలియజేసితిమి.

ఇక రెండవ విషయము చెప్పెదనగా నిజాము సంస్థానములోని ప్రజలను బెదరించుచు, దౌర్జన్య పద్ధతులను పూనుకొనుచున్న ఇత్తెహాదుల్ ముసల్మీను లు (అనగా రజాకారులు) తీవ్రముగా విజృంభించుచుండుటవల్ల నిజాము ప్రభుత్వము యొక్క సంకల్పోద్దేశములను శంకించవలసి వచ్చుచున్నది. ఇటువంటి దుండగుల భీకరచర్యలను నిజాము ప్రభుత్వము అణచివేయవలెనని కోరుచున్నాము.

ఇక మూడవ ముఖ్యాంశమేదనగా, ప్రజలు అభిమానించగల ప్రజా ప్రతినిధి ప్రభుత్వము ఏర్పడవలెను. అటువంటి ప్రజాపరిపాలన ఏర్పడినచో తప్ప స్థిరమైన శాంతి ఏర్పడదు. ఇండియా ప్రభుత్వంతో నిజాము సంస్థానమునకు స్థిరమైన అన్యోన్య సంబంధ మేర్పడజాలదు.

ఈ విషయములను బాగా ఆలోచించి నిజాము తన కర్తవ్యమును నిర్ణయించవలెను.

రాష్ట్ర విభజనం శాంతంగా జరగాలి

ప్రధాని నెహ్రూ సూచన

'కళాశాలల్లో సైనికశిక్షణ ఉండవలసిందే'

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

విశాఖపట్నం, మార్చి 15: భారతదేశంలో ఇటీవలి కొలది మాసాలలో జరిగిన విషయాలు తమకు దేశభవిష్యత్తు గురించే సంశయం కలిగించాయనీ, ఎన్నడూ లేనిది యీమధ్య అసలు మనమీ స్వాతంత్ర్యమును నిర్వహించుకోగలమా, స్వాతంత్ర్యం కావాలీ కావాలి అన్నాముగాని అందుకు అయోగ్యులమా అన్నభావం కలిగిందనీ భారత ప్రధానామాత్యుడు పండిత జవహర్లాల్ నెహ్రూ ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవములో ఉపన్యసించారు.

ప్రధానామాత్యుడు ఇచ్చటికి వచ్చినప్పుడు స్వాగత మివ్వడానికే ఈప్రత్యేక స్నాతకోత్సవం ఏర్పాటయింది. విశ్వవిద్యాలయ విశిష్టాధ్యక్షుడు జయపూరు మహారాజా శ్రీ విక్రమదేవవర్మగారు అధ్యక్షత వహించారు.

ప్రధానామాత్యునికి సెనేట్, సిండికేట్ సభ్యులు సింహద్వారంవద్దనే ఎదుర్కొని చేసి వేదికవద్దకు సోత్సవముగ తీసుకువచ్చారు, జయపూరు మహారాజాగారు స్వాగతమిస్తూ, ప్రధానామాత్యునికి, ఆయన విశిష్ట సేవలకు, అంతకన్నా ఉన్నతమైన ఆయన వ్యక్తిత్వానికి యోగ్యమైన గౌరవం చేయడానికే ఈ ప్రత్యేక స్నాతకోత్సవం జరపడమైనదని వివరించి, ఉపాధ్యక్షుని స్వాగత పత్రం సమర్పింపవలసిందిగా కోరారు.

ఉపాధ్యక్షుడు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు స్వాగతపత్రం చదివారు. (ఆపత్రంలోని అంశాలు పూర్తిగా ఈ పత్రికలో ఇదివరకే ప్రచురితమైనాయి)

ప్రధానామాత్యుని ప్రత్యుత్తరం

సన్మానపత్రానికి సమాధానంగా ప్రధానామాత్యుడు నెహ్రూ విశ్వవిద్యాలయం వారికి ధన్యవాదాలర్పించి, 12 సంవత్సరాలక్రితం తాను మీ విశ్వవిద్యాలయానికి వచ్చినప్పటి విషయాలు బాగా జ్ఞాపకం ఉన్నాయన్నారు. భారతదేశాన్ని ఏకదేశంగా గణించనివారు పాక్షికదృష్టి నవలంబిస్తున్నారనే ఎల్లప్పుడూ తన అభిప్రాయమన్నారు. తాను భారతదేశాన్నంతనూ ఏకదేశంగా పరిగణించాలనీ, దేశానికిగల వివిధ సమస్యలను విడివిడిగానూ, మొత్తం అన్నీ ఒకే దానికి సంబంధించినట్టివిగానూ అర్థం చేసుకోవాలని అభిలషిస్తున్నామన్నారు. అందుకొరకే తాను వీలైనప్పుడల్లా దేశం అన్ని ప్రాంతాలూ సందర్శించి మొత్తం భారతదేశపు రూపాన్ని మనసులో ఉంచుకోదలుస్తున్నామన్నారు.

గడచిన 12 సంవత్సరాలు చాల ప్రధానమైనవి. ఆ కాలములో ఎంతో అశాంతి, ఎన్నో చిక్కులు కలిగినవి. మన మందరము ఎన్నో క్రొత్త అనుభవాలు పొందాము. ముఖ్యంగా గత 7 మాసాలలో జరిగిన విషయాలు అంతకు పూర్వపువాటినన్నిటినీ మించిపోయాయి. పాకిస్తాన్‌లో, తూర్పు పంజాబులో, ఢిల్లీలో, ఇతర ప్రదేశాలలో ఘోరమైన కృత్యాలు జరిగాయి విజ్ఞులంతులైనవారు కూడా ఒక ప్రబల ప్రవృత్తికి లోనై అమానుష్యమైన కృత్యాలు చేశారు. నా జీవితంలో తొలిసారిగా భారత దేశంలో నా విశ్వాసం సన్నగిలింది. మన మీ స్వాతంత్ర్యాన్ని నిర్వహించుకోగలమా, స్వాతంత్ర్యం కావాలి, కావాలి అని ఘోషించాము. గాని అందుకు మనం అయోగ్యులమా అన్న సంశయం కలిగింది. గత పాతికవత్సరాల పైచిలుకు కాలంలో మనం ఎన్నిపొరపాట్లు చేసినా, మనలో కొంతసరుకు ఉన్నదనిపించుకొన్నాము. మనం ఎంతో దుష్టంగా ప్రవర్తించాము. ముందు అది గ్రహించాలి. భారతదేశంలో ఎవరో పాపంచేశారంటేతప్ప నాది కాదు అనలేను. ఇవన్నీ మహాత్మగాంధి హత్యగా పర్యవసించాయి. ఎవడో ఒక పిచ్చివాడు అపని చేశాడనడం పొరపాటు. మూర్ఖుడు. అతడు పిచ్చివాడే కావచ్చు, కాని ఒకటి రెండు సంవత్సరాలలో పెంపొందిన ఒక వాతావరణంలో అతడు తయారయాడు. భారతదేశంలో ఏదో సంభవించింది. మనం దేనికోసం కృషిచేశామో దానికి సరిగ్గా విరుద్ధమైనదే అసంభవించినది. ఈవ్యాధి కనబడుతున్నదాని కంటే తీవ్రమయినదే ఎందుచేతనంటే అది మనస్సుకి సంబంధించినట్టిది. ఆచైతన్యానికి అర్థచైతన్యానికి మధ్యస్థితిలో ఉన్న మనస్సుకి సంబంధించినట్టిది. గాంధీజీ హత్యకు సంబరంలో అనేకవిధాల వేడుక చేసుకొన్న మనుష్యులు కూడా వున్నారని మీకు తెలుసు. ఇది ఎందుకు జరిగింది? ఆగ్రహపడి ప్రయోజనం లేని ఒక పెద్దసమస్య వచ్చింది దానితో.

గాంధీజీ మన కెన్నో విషయాలు బోధించాడు. ఏ కాలంలోనూ, ఏ దేశంలోనూ, ఏ వ్యక్తినీ శ్లాఘించని విధంగా దేశం అంతా ఆయనను శ్లాఘించింది. అంతే కాక దేశం యావత్తూ ఆయనను అనుసరించింది. గాంధీజీకి లక్ష్యమునకంటే అది సాధించేందుకు వినియోగించే సాధనాలు ఎక్కువ ముఖ్యమైనవనీ, సాధనాలు సరియైనవి కాకపోతే, లక్ష్యాలు కూడా చెడిపోవుట అని వాక్యమనీ, అసలు లక్ష్యాలు సాధించలేమనీ గాంధీజీ అభిప్రాయం. కాని గత ఏడాది రెండేండ్లలో గాంధీజీ దేశానికి, ప్రపంచానికి బోధించినదానికి విరుద్ధమైన మార్గంలో ఒక పెద్దమార్పు, అతివేగంగా వచ్చింది. ఏ లక్ష్యములేకుండా కేవలం ప్రతీకారంగా ఘోరకృత్యాలు జరిగితే ప్రశంసించే ఒక తత్వానికి అనుగుణమైనట్టిది ఆ మార్పు. ప్రజలు అకస్మాత్తుగా అంత అమానుషంగా ఎల్లా మారిపోయారు? ఇదంతా నాకు సంశయం కలిగించింది. ప్రజలను ఈ పాతకంనుంచి రక్షించగలవారెవ్వరా అని విభ్రమం కలిగింది కాని మహాత్మ గాంధీనే రక్షించుకోలేక పోయాము.

యువకులు, యువతులు దేశంలో ఏమి జరిగింది, ఏమి జరుగుతున్నది గమనించాలి భారతదేశంలో ఇప్పుడొకవిధమైన తాత్విక విప్లవం జరుగుతోంది. మీరు దానిని అర్థంచేసుకొని, స్పష్టమైన అభిప్రాయాలతో మంచిచెడ్డలు నిర్ణయించుకోవాలి.

ఒక క్రొత్త నౌకను జలప్రవేశోత్సవం జరపడానికి నేనిక్కడి కొచ్చాను. ఈ పట్నంలోని రేవులో ఇట్లాంటి నౌకలెన్నిటికో ఇట్టి ఉత్సవాలు జరగాలని ఆశిస్తున్నాను. ఈపట్నం బాగా పెరిగి అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను. విద్యార్థులైన మీ రంతా ప్రపంచంలో జరుగుతున్న సంఘటనలను గమనిస్తూ, వాటిని దృష్టిలో పెట్టుకొని మీ సమస్యలను పరిశీలించాలి. నేడు ప్రపంచం చాలా వేదన అనుభవిస్తోంది. గత యుద్ధం నుండి ఇంకా తేరుకోలేదు. మొన్ననే మధ్య యూరప్ రాజకీయవేత్తలలో ప్రముఖుడైన మాజరిక్ ఆత్మహత్య చేసికొని మరణించాడు. ఆయన చాల గొప్పవాడు. నాకు ఆయన పరిచయభాగ్యం లభించింది. ఆయన మరణించాడంటే ఒక స్నేహితుడు పోయినట్లనిపించింది. కాని అతనిమరణం వ్యక్తిగత విషయాలకు మించినట్టిది. భవిష్యత్తులో సంభవించనున్న ఘోరాలనన్నిటినీ అది సూచిస్తుంది. కనుక ప్రపంచం మళ్లీ ఒక అంచున నిలబడివుంది. ఎప్పుడు తల్లకిందులుగాపడుతుందో ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు. భారతదేశ విదేశాంగమంత్రిగా నేను పలుసార్లు భారతదేశం ఎవ్వరితోనూ పోరాడ దలచడంలేదని ప్రకటించాను. మనంఏ దేశంతోనూ పోరాడదలచడం లేదు, అందరితోనూ స్నేహంగావుండి మన అభివృద్ధిమీదనే దృష్టి నిలపదలుస్తున్నాం. అయితే ప్రపంచంతో సంబంధంలేకుండా మనం ఉండలేము. ఉండదలచడంలేదు. కనుక మన సరిహద్దుల అవతల సంభవిస్తున్నది చూస్తుంటే, ఆ సైనిక సమీకరణలు, యుద్ధభేరీ నినాదాలు, చూస్తుంటే యుద్ధం ఎప్పుడు వస్తుందో తెలియదు. త్వరలో వస్తుందని అనుకోను. అయినా సన్నాహాలు జరుగుతున్నాయి. అని నెహ్రూ అన్నారు.

విద్యార్థులకు సైనికశిక్షణ

తర్వాత కళాశాలలో విద్యార్థులకు సైనికశిక్షణ ఇవ్వడం విషయమై మాట్లాడుతూ, దానివల్ల విద్యార్థులకు క్రమశిక్షణ మొదలైన మంచివిషయాలు అలవడతాయి కనుక అది అవశ్యం ఇవ్వవలసినదేనని, కాని ఆధునిక యుద్ధవిధానంలో అది ఎందుకూ ఉపయోగపడదనీ నెహ్రూ అన్నారు. గత యుద్ధములో ఉపయోగించిన ఆయుధాలే ఇప్పుడు మోటు అయిపోయాయనీ, అయినా దేశాలూ, మానవులూ ఒకరి నొకరు అవగాహన చేసుకోవాలన్న బుద్ధి కలుగలేదనీ, భారతదేశం బలవత్తరమై సర్వాయత్తమై ఉన్నట్లయితే బహుళార్థసాధక పలుకుబడిని ఉపయోగించి కొంతపని చేయగలిగేదనీ కాని మనమే తగాదాలలో, ఛిద్రాలలో మునిగివుండి ప్రపంచాన్నే ఉద్ధరిస్తామని కేకలు వేయడం ఉచితంకాదనీ, భవిష్యత్తులో మన పలుకుబడిని ఉపయోగించాలంటే ముందు మన ఇంటిని చక్కదిద్దుకోవాలనీ అన్నారు.

భారతదేశం బతికి బట్టకట్టాలంటే, అది దేశమంతా ఒక్కటిగావుంటేనే సాధ్యం. దేశవిభజన ఫలితాలను మనం చూశాము. దేశంలో అభివృద్ధినిరోధక శక్తులు మతతత్వవాదులతో చేరి మతంపేరు ఉపయోగించి ఆ తత్వాన్ని రెచ్చగొట్టి, మానవుణ్ణి అధమస్థితికి తీసుకువచ్చాయి. రాష్ట్రీయ తత్వంకూడా ఇల్లాగే హానికలిగించేటట్లయితే దానినికూడా విసర్జించాలి. అని నెహ్రూ అన్నారు.

ఆంధ్రరాష్ట్ర సమస్య

ఆంధ్రరాష్ట్ర కోరికను గురించి మాట్లాడుతూ నెహ్రూ ఇల్లా అన్నారు: మీరందరూ రాష్ట్రం గట్టిగా కోరుతున్నారని నాకు తెలుసు. కాంగ్రెసు ఈ సూత్రాన్ని అంగీకరించి, ఈకోరికను ఆమోదించి కనీసం 25 ఏండ్లయినా అయివుంటుంది. ఆంధ్రులకు రాష్ట్రం కావాలన్న ప్రశ్న లేనేలేదు. రాష్ట్రం తప్పక ఏర్పడుతుంది. (హర్షం) అంత తొందరగా హర్షం వెలిపుచ్చకండి. అయితే ఈ కోరికలో కనిపించే పిచ్చిపనులు (హిస్టీరియా) నాకు బోధపడడంలేదు. రాష్ట్రం ఏర్పడాలిసింది. అయితే ఎవ్వరికి ఎట్టి నష్టం కలగకుండా, పూర్తిగా సద్భావ సామరస్యాలతో అది జరగాలి. కాని ఈరాత్రో, రేపో ఏర్పాటు చేయాలని మీరు కోరేట్లయితే, రాష్ట్రం ఏర్పరచడం మొదలుపెట్టడంవల్ల గొప్ప హాని జరుగుతుందని అర్థమవుతుంది ఆ పద్ధతి రాష్ట్రం ఏర్పాటు త్వరగా జరిగేటట్లు చేయడానికి బదులు ఆలస్యమయేట్లు చేస్తుంది.

కనుక అని ఇది కోరుతూ నాకు టెలిగ్రాములిచ్చి, ఉత్తరాలు వ్రాసి ప్రయోజనం లేదు. ఈ విషయంలో సంబంధం కలవారందరితో కలిసి మీరు ఒక స్కీము తయారుచేయండి. అందరూ ఏకమత్యంతో అది తయారుచేయాలి అంతేకాని స్కీము తయారయితే కాని ఏమీ జరగదని కాదు కాని చాలావరకు సమాధానపడితే అది సహాయకారి అవుతుంది. ఉన్నమాట దాపకంలేకుండా చెప్పాలంటే విచ్ఛేదకరోద్రేకాలను ప్రోత్సహించకుండడం చాలా ముఖ్యమని నా అభిప్రాయం.

సర్వోదయ సమాజ లక్ష్యం

(1-వ పేజీ తరువాయి)

ఘులకు సమానహక్కులు, సంఘములో సమానప్రతిపత్తి; ఆరోగ్యము, పారిశుద్ధ్యము; దేశీయభాషాభివృద్ధి; [illegible] నిర్మూలనము. హిందూస్థానీని జాతీయభాషగా చేయు ప్రచారము; ఆర్థిక సమానత్వము; గ్రామపరిశ్రమాభివృద్ధి; కార్మికులకు కట్టుబట్టములుకల సంఘము ఏర్పరచుట; ఆదివాసులసేవ; విద్యార్థులకుకట్టుబట్టములుగు సంఘము ఏర్పరచుట; కుష్ఠువ్యాధి పీడితులకు సహాయము; ఆపన్నులకు సహాయము; గోరక్షణ మున్నగు కార్యకలాపములు.

పైని సూచింపబడిన మార్గములద్వారా కృషిచేయ ప్రయత్నించువారెవ్వరైనను సరే ఆ విషయమును సమాజ కార్యదర్శికి తెలిపిన యెడల అతడు సభ్యుడుగా చేర్చుకొనబడును. సమాజసభ్యులు ఒండొరులను కలసికొను అవకాశ మొసంగుటకుగాను ప్రతిసంవత్సరం జనవరి 30 తేదీన సమ్మేళనము జరుగును ఈ సమాజం కేవలం సలహానిచ్చునదిగా నుండును.

ఈ సమాజం నేర్పరచుటకును, దానిని పెంపొందించుటకును ఒక కమిటీని సమావేశపరుపవలసినదిగా అధ్యక్షులను డా॥ రాజేంద్రప్రసాద్‌గారును, శ్రీ కిషోరీలాల్ మష్రూవాలా గారును కోరబడిరి. ఈ కమిటీలో యెవరెవరు సభ్యులుండవలెనను విషయమునుగూడ వారు నిర్ణయింతురు.

నేడు సభవారు శరణార్థుల సమస్యను విచారించిరి. ఈ సమస్యను మూలమేమో విచారించి, దానిని పరిష్కరించు ప్రయత్నమున గాంధిమహాత్ముడు తనప్రాణముల నర్పించి యుండుటచే ఆయనవలెనే నిర్మాణ కార్యక్రమవర్కర్లు వ్యష్టిగాను, సమష్టిగాను ఈ సమస్యయాలనువరు వెళ్ళు వీలగుమార్గములను సభవారు చర్చించుచుండిరి.

భూమిశిస్తు విధానం

త్వరలో సమగ్ర శాసనం

రెవెన్యూమంత్రి ప్రకటన

మదరాసు, మార్చి 15: నేడు ఫలహారానంతరం అసెంబ్లీసభ తిరిగి సమావేశమైనపుడు కోరం లేకపోయింది. గంటకొట్టగిన మీద అభ్యులసంఖ్య హెచ్చెను.

శ్రీ కోన్సలాంగాచారి తన ప్రసంగమును సాగించిరి. సాగుచేస్తున్న రైతును తొలగించుటకు వీల్లేకుండా చేయవలెననిరి. సాగు చేసే రైతే భూస్వామిగా నుండవలెనని మహాత్ముడు తెలిపిన అభిప్రాయమును మనము అనుసరించుటకు ప్రయత్నించవలెననిరి.

[illegible]

శ్రీ నటేశచెట్టియార్ జమీందారీబిల్లు శిస్తు తగ్గింపు శాసనం [illegible] అధ్యాయమైనదిగాని ప్రయోజనం కలుగలేదనిరి. [illegible]

జమీందారీ రద్దుబిల్లు [illegible]

[illegible]

జెకోస్లోవేకియాలో ప్రభుత్వ ప్రతికూల కుతంత్రములు

వాషింగటను, మార్చి 15: జెకోస్లోవేకియా ప్రెసిడెంటు ఎడ్వర్డు బెనిసు గారు జెకోస్లోవేకియా రేడియోద్వారా ప్రకటించుటకై రెండు రేడియో ప్రసంగములను వ్రాసెను. కాని వాటిని రేడియో ద్వారా [illegible] లేదని [illegible]

ప్రస్తుతము జెకోస్లోవేకియాలో [illegible] కమ్యూనిస్టు ప్రభుత్వము [illegible]

జెక్ న్యాయశాస్త్ర సవరణ సన్నాహం

మంత్రి వివరణ

ప్రేగ్, మార్చి 14: జెకోస్లావాక్ న్యాయ [illegible]

[illegible]

... మొత్తం రాబడిలో 15% వంతు ఆరోగ్యశాఖకు వెచ్చించాలన్నారు. కాని ఆర్థిక మంత్రిగారు అంత యివ్వలేదు. ఈ రాష్ట్రీ వైద్యశాఖ సమర్థత పేరుపడింది. కాని యింకా సారీ వైద్యశాఖ వృద్ధికావలసి యున్నది. జాడ్యాలు నిరోధించుటే ఎక్కువపనిగా ఉంది.

సిటీపక్షయి సీక్లూపులు నిర్ణీతకాలంలో ఎక్కువ చేయాలి. ఇంజనీరింగు కాలేజీలలో ఆరోగ్యశాఖ తరగతులు పెట్టవలెననిరి. సిటీపక్షయి ప్రభుత్వంవారి ప్రధాన కర్తవ్యంగా నుండాలని సూచించిరి.

పొగ తాగుట

స్పీకరు: గా॥ సభ్యులొకరు సభలో పెట్టవద్ద సిగరెట్టు త్రాగుచుండగ చూచి, అట్లు చేయరాదని, సభామందిరం ప్రక్క వరండాలలో కూడ పొగ తాగకూడదని, పొగాకు సభలోకి తేరాదని కామన్సుసభా ఆచారమును సూచించిరి.

కళా. వెం.: పొడుము పీల్చవచ్చా?

అధ్యక్షుడు: పొడుంకూడ పీల్చరాదు.

నటేశం: తాంబూలం తినవచ్చునా?

అధ్యక్షులు: అదికూడా కూడదు.

[illegible] ప్రతిపాదన గావించిరి.

[illegible]

ఆరోగ్యశాఖ ఖర్చు

[illegible]

రాయలసీమ అభివృద్ధికి ప్రభుత్వ కృషి

వ్యవసాయమంత్రి మాధవమీనన్ గారి ఉపన్యాసం

కర్నూలు, మార్చి 11: మహానంది క్షేత్రములో మహాశివరాత్రిరోజున కర్నూలు జిల్లా 14వ పశుప్రదర్శనము, వ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శనము జరిగెను. వ్యవసాయశాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్ గారు ప్రారంభోత్సవము జరిపిరి.

మాధవమీనన్‌గారు భార్యా శ్రీమతి పట్టిమాలు అమ్మగారితో వచ్చిరి. శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యగారు, ... వెంకటరెడ్డిగారు, డిప్యూటీ కలెక్టరు టి. చక్రపాణి, దేవాలయ ధర్మకర్త ... మీనన్ దంపతులకు స్వాగత మిచ్చిరి. జిల్లా కలెక్టరు యం. ఆర్ బంగారా రు మంత్రిగారిని కలుసుకొనిరి. సాయంత్రం శ్రీమతి కె రామసుబ్బమ్మగారి అధ్యక్షతను సభ జరిగెను.

నంద్యాల డివిజనల్ ఆర్థిక అభివృద్ధి సంఘపు రిపోర్టు నివేదించుచు, సి. ఎ. హనుమంతరావుగారు జిల్లా పరిస్థితులు తెలిపిరి. ఈ సంఘమునకు గొప్ప ఉద్దేశముతో ప్రభుత్వము ఇచ్చినందువల్ల ఏమి అభివృద్ధి చేయుటకు వీలుపడలేదు. ఈ జిల్లాలో ఇనుము, రాగి, సీసము, వెండి మొదలగు ఖనిజములు సమృద్ధిగా వున్నవి. పెట్లు, వజ్రాలు, జిప్సం, తెల్లమట్టి, పచ్చమట్టి, టాల్కమ్, ... చందనము, ... మొదలగు వృక్ష సంపద చాలవరకు గలదు. పకాజమైన నీటి వనరులు. విశాలమగు పచ్చిక బయళ్లు, సేద్యమున కవసరమైన యుక్తులు మైదానములు కలవు. ... ఉత్తర దక్షిణముల ఫలసృష్టోద్యమము నభివృద్ధి పరచుట కుపయోగించ దగిన తగినంత భూములు కలవు. సిమెంటుకు కావలసిన సున్నపురాళ్లు ... పశు సంపద కూడ చాలా యున్నది. ఇలాగున ఉన్నప్పటికి, ఈ జిల్లా చాలా దారిద్ర్యంలో నున్నది. ఎందుకన, యీ ముడిపదార్థములను వినియోగించుటకు తగిన పారిశ్రామికాభివృద్ధియు, ప్రభుత్వ ప్రోత్సాహము లేకున్నది. సంగమేశ్వర ప్రాజెక్టు త్వరగా నిర్మించి ఆ జలమునుండి విద్యుచ్ఛక్తిని సప్లయిచేసిన, జిల్లా ఎంతయో అభివృద్ధికి రాగలదు. ఈ జిల్లాయందలి గుప్తసంపదను వినియోగించుటకు ప్రభుత్వంవారు త్వరలో కృషిచేయవలెను. ఇదిగాక, బాపట్ల వ్యవసాయక కళాశాలను వేరేచోటికి మార్చుటకు ప్రభుత్వం యోచించుచున్నదను వార్త నిజమైన ఎడల ఆ కళాశాలను నంద్యాలలో ఉంచడానికి ఆ తరువాత చేయవలెను.

నివర్తి వెంకటసుబ్బయ్యగారు మాట్లాడుచు రాయలసీమ అతికష్టస్థితిలో ఉన్నదని ప్రభుత్వముకూడ ఇప్పటివరకు ... చేసిరి. ఈ బడ్జెట్‌లో రైతులకు ఏమాత్రం పనుపాయములు కలిగించలేదు. రైతుకు జీతము, అభివృద్ధికి రావలెనన్న ... వ్యవసాయ, పశువైద్యశాఖలు చురుకుగా పనిచేయవలెను. రాయలసీమ యింకను దుర్భరస్థితిలో ఉన్నదంటే రాయలసీమ నివాసుల ఉపేక్షయే కారణము. ఇప్పుడే మంచిన పసగలిగిన జిల్లాలు ఇంకా అభివృద్ధికి రావలెనని ... తుంగభద్ర ప్రాజెక్టును నిర్మించుటకు ప్రభుత్వం చాల ఆతురత పడుచున్నది. కాని ప్రామమీసిత యగు రాయలసీమ వృద్ధిచేయుటకు చాల తక్కువ విలువగు సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మించడములో అంత శ్రద్ధ చూపించలేదు. ఇది చాలా శోచనీయము. రాయలసీమ ప్రజలు ఆందోళన చేయవలెనని, ... జి. వెంకటరెడ్డి, ... రామిరెడ్డి, ఎ. జె. ... మున్నగువారుకూడ ఉపన్యసించిరి.

శ్రీమతి పట్టిమాలు అమ్మగారు తెలుగులో ఉపన్యసించిరి.

మాధవమీనన్‌గారు సుమారు ఒకగంట సేపు ఇంగ్లీషులో మాట్లాడిరి. వారి ఉపన్యాసమును శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యగారు తర్జుమా చేసిరి.

మంత్రిగారు ఇట్లనిరి: "వర్తమానంతోనే ఈ కాలములో పరిపాలించుట దుస్సాధ్యము అవసరమయినంత శక్తులను ... మాత్రం ... ప్రజల సహకారం, ప్రేమ ... ఇప్పుడు ఈ ప్రేమ, సహకారము ప్రభుత్వంతరపున నేను కోరుచున్నాను. ఇప్పుడు హైదరాబాద్ సమస్య తీవ్రముగానున్నది. భారత ప్రభుత్వము, హైదరాబాదుల మధ్య ఇంకను రాయబారములు జరుగుచున్నవి. ఇట్టి పరిస్థితులను కొందరు దుర్మార్గులు ఉపయోగించుకొనుచున్నందువల్ల సరిహద్దు సమస్య ప్రభుత్వమునకు మిక్కిలి బాధ కలిగించుచున్నది. కర్నూలు మరి ఇతర జిల్లాలలో హైదరాబాద్ సరిహద్దు నుండు ప్రజలను వారి ఆస్తిని రక్షించుటకు కావలసిన చర్యలు తీసుకొనబడినవి.

చిరుతపులిని గొంతుపిసికి చంపుట

మార్కాపురం, మార్చి 12: నేటికి ... రోజుల క్రిందట మద్దెల వెంకటరత్నం అనునతను బావికవతలవున్న పొలిమేరలో ఒక గడ్డివామిలో ఒక చిరుతపులినిచూచి దానిపై రాయివిసరెను. అంతట అది అతనిపైబడి రొక్కకొరికెను. అతడు ప్రాణములపై ఆశ విడచి దానిగొంతును రెండుచేతులతో పట్టుకొని గట్టిగ పట్టి కేకలువేసెను. అంతట పలువురువచ్చి దానిని చేతులతో గట్టిగ పట్టుకొని స్థానిక పోలీసుస్టేషనుకు తీసుకొనిపోయి అచ్చట ఆ మృగమును గొంతుపిసికి చంపిరి. గాయపడిన వెంకటరత్నమును స్థానిక గవర్నమెంటు ఆస్పత్రిలో చేర్పిరి.

ఈ సందర్భమున మరొకవ్యక్తి కొద్దిగ గాయపడెను. (స్వ. వి.)

కమ్యూనిస్టుల నిర్బంధం

ఏలూరు, మార్చి 12: కమ్యూనిస్టువుల ... నిషేధింపబడిన సందర్భంలో, అట్టి పక్షముతో సంబంధం కలిగియున్నారనే కారణమున పేకూరి నారాయణరావు (పొలకొల్లు), నిమ్మల వెంకటరావు ... తుంబస్సు, పత్తివాడ నరసింహమూర్తి (గణపవరం) గార్లను ప్రజారక్షణచట్టం క్రింద నిర్బంధించిరి. (స్వ. వి.)

నర్సారావుపేట మునిసిపాలిటీ పాకీపనివారికి గృహవసతి

నర్సారావుపేట, మార్చి 12: 1948లో యీ పుర ప్రముఖులు కొందరు ఒక సంఘముగా ఏర్పడి, విరాళములు వసూలుచేసి, 34 గృహములను నిర్మించి, స్థానిక మునిసిపాలిటీ పాకీపనివారికి యిచ్చిరి. ఈ సంఘమువారు యిటీవల సమావేశమై ఇప్పటివరకు ఆయిన జమాఖర్చులను ఆమోదించిరి.

స్థానిక పురపాలకసంఘ సభ్యులు శ్రీ ఇత్రి వెంకటాద్రిగారు, రైల్వే స్టేషను దగ్గరనున్న మెయిన్ రోడ్డుమీద, మొన్న సుభాస్‌బోసు విగ్రహమును ప్రతిష్ఠించిరి. (స్వ. వి.)

'సైన్స్' రజతోత్సవం

గుంటూరు, మార్చి 13: ఆంధ్రక్రైస్తవ కళాశాల ప్రధానాధ్యక్షుడు డాక్టర్ సైన్స్ ఆ పదవి వహించి పాతికవత్సరము లయినందున రజతోత్సవము జరుపుటకు ఆ కళాశాల పూర్వవిద్యార్థులు నిశ్చయించిరి.

గాంధీజీ స్మారక హిందూస్థానీ విద్యాలయం స్థాపన

గుడ్లవల్లేరు, మార్చి 12: కోవెలమూడి తాలూకా గుడ్లవల్లేరు గ్రామ కాంగ్రెస్ సభ్యులు శ్రీ సీతారామ ఆశ్రమంలో ఇటీవల గాంధీజీ స్మారక హిందూస్థానీ విద్యాలయమును స్థాపించిరి. ఆ సందర్భమున జరిగిన బహిరంగసభకు శ్రీ కె. అంకిరెడ్డిగారు అధ్యక్షత వహించిరి.

రైలుపట్టాపై యువకుని శవం

బెజవాడ, మార్చి 18: నిన్న ఉదయం బెజవాడ-దోనకొండ మధ్య 25 సం॥ వయస్సుగల యువకుడు రైలు పట్టాలమీద వచ్చి పడియుండుట కనుగొనబడెను. పోలీసులు శవమును పరీక్షకు పంపి దర్యాప్తు చేయుచుండిరి. (స్వ. వి.)

"కర్నూలుజిల్లా ప్రకృతి సంపదచే నిండియున్నను చాలా బీదస్థితిలో ఉన్నదని చెప్పారు. ఇది ఏమి ఆశ్చర్యముకాదు. నా జిల్లా అగు మలబారులో ప్రకృతిసంపద ఇంకను ఎక్కువగానే వున్నది. అయినను చాలా బీదదశలో నున్నది. అందుకనే మా జిల్లావారు బ్రతుకుటకుగాను ఎక్కడికైనాసరే అంటార్కిటిక్ మహాసముద్రం వరకుగూడ, బయలుదేరినారు." ఇటీవల ఢిల్లీలో జరిగిన అఖిలభారత పశు ప్రదర్శనములో, చిన్నరాయిదాని పెక్కు బహుమతులు పొందినదని మీరు తెలుపుటకు నేను చాల సంతోషించుచున్నాను. "ఇప్పుడు పశు ఆస్పత్రులు చాలా తక్కువగా నున్నమాట నిజమే. అయితే అగ్రత గలవారు కొలతగా ఉండుటే దీనికి కారణము. బాపట్లలోని వ్యవసాయ కళాశాలకు ఇప్పటికే ఎనిమిదిలక్షల రూపాయలు ఖర్చు చేయబడినవి. అందుచే అక్కడనుండి కళాశాలను మార్చు విషయము అంత సులభ సాధ్యముకాదు, కాని ఎప్పటికైన కళాశాలను మార్చుటకు ప్రభుత్వం నిశ్చయించిన ఎడల, దానిని నంద్యాలలో ఉంచు విషయమును తప్పక యోచించబడును."

"రాయలసీమకు చెందిన పలువురు కాంగ్రెసు శాసనసభ్యులు ప్రభుత్వము రాయలసీమయందు ఏమాత్రం శ్రద్ధ చూపించడము లేదని, ఈ బడ్జెటుగూడ రాయలసీమ ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొనలేదని, తీవ్రముగా నిరసించినారు. వాస్తవముగా రాయలసీమను అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం మిక్కిలి కృషిచేయుచున్నదని నేను గట్టిగా చెప్పగలను."

ప్రదర్శనములో పాల్గొన్న వారికి శ్రీమతి పట్టిమాలు అమ్మగారు బహుమతులు పంచిరి. (స్వ. వి.)

పురపాలక సంఘాలకు స్థానికసంస్థల మంత్రి హితవాక్యాలు

చిత్తూరు, మార్చి 14: స్థానికసంస్థల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ఇచ్చట జరుగు జిల్లా సహకారసంఘ సమావేశమునకు అధ్యక్షత వహించుటకు నేడిచ్చటకువచ్చిరి ముసాఫిర్ బంగళావద్ద అధికారులు, అనధికారులు వారికి స్వాగత మిచ్చిరి. వారిలో లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు కె. వెంకటస్వామి నాయుడు, శాసనసభాసభ్యులు టి. కె. టి. తాతాచారి, గాధ మునిరెడ్డి, ఆశీర్వాదం, నాగేశ్వరరావు గార్లు కూడ నుండిరి.

పట్టణ కాంగ్రెసు సంఘంతరపున డి. శ్రీనివాసయ్యగారు, కె. జి. నరసింహారావుగారు మంత్రిగారిని కలుసుకొని చిత్తూరుపట్టణ ప్రజల బాధలను తెలిపి, ప్రభుత్వము తగు శ్రద్ధ వహించవలెనని కోరిరి. జనసంఖ్య చాలా పెరిగిపోవుచున్నందున ఈ పట్టణమును కొంచం పొడగించుటకు తగు వసతులు కల్పించవలెనని కూడ కోరిరి.

తరువాత మంత్రిగారు చిత్తూరు మునిసిపాలిటీవారు, హోల్‌సేల్ కోఆపరేటివ్ సొసయిటీవారు ఏర్పాటుచేసిన సభకు హాజరైరి. టి. కె. టి. విజయరాఘవాచారిగారు అధ్యక్షత వహించిరి.

మునిసిపాలిటీ తరపున మంత్రిగారికి స్వాగతపత్రము ఇవ్వబడెను. చైర్మన్ సి. రఘుపతిశెట్టిగారు పత్రము చదివిరి. దానికి మంత్రిగా రిట్లు బదులు చెప్పిరి:

దేశములో మునిసిపాలిటీలు సాధించినది చాలా కొంచెమేనని. వీటికి ఎంతో అధికారమున్నది. అయితే ధనసహాయము చేయుటకు కొంచం కష్టము కలుగుచున్నది. మన పూజ్యమహాత్మా గాంధిగారి తపస్సుచేత మనకు స్వరాజ్యము లభించియున్నది. స్వరాజ్యము వచ్చినదని సంతోషించుచుండగా ఇంకొకవంక రాజకీయ పార్టీలు కలహములు రేపుచున్నవి. ఈ సమయములో పార్టీలకతీతముగా ... జరుగుచుయున్నవి. ఈనవీన యుగారంభంలో అరాజకములను పరిహరించుటకు అన్ని పార్టీలవారు తమ భేదములను విసర్జించి పనిచేయవలెనని నా సలహా. చిత్తూరుమునిసిపాలిటీవారు నీటివసతుల కొరకు చాలారోజులనుండి ప్రయత్నించుచున్నారు. అయితే వారు నీటివసతుల స్కీము ప్రారంభించినట్లైతే, దానికి కావలసిన స్కీముకూడా ప్రారంభించినట్లయితే డబ్బు చాలా తక్కువఖర్చు కాగలదని నా సలహా. అదిగాక చెన్నరాజధానిలోని మునిసిపల్ కౌన్సిళ్ళన్నీ ఒకసంఘముగా ఏర్పడి యిటువంటి స్కీములు చర్చించి ప్రభుత్వమునకు తెల్పిన ప్రభుత్వమువారు యోచించి తగు సహాయము లందగించుటకు సాధ్యపడును.

చిత్తూరు-సంతపేట మధ్య వారధి కట్టుటకు మునిసిపాలిటీవారు పూనుకొన్నచో చాలా డబ్బు కావలసివచ్చును. దీనికి బదులుగా ఆ నిర్మాణమును హై. ఐవే డిపార్టుమెంటువారికి అప్పజెప్పిన బాగుండును.

తరువాత కోఆపరేటివ్ స్టోర్స్‌వారి తరఫున డి. రాధాక్రిష్ణ నాయుడుగారు కె. వెంకటస్వామి నాయుడుగారికి స్వాగత పత్రము సమర్పించుచు జి. సుబ్బనాయుడుగారి ఛాయాచిత్రపటము నావిష్కరింప కోరిరి.

వెంకటస్వామి నాయుడుగారు స్వాగత పత్రమునకు బదులుచెప్పుచు ఈ పట్టణమున ఈదఫా కాంగ్రెసువారు మునిసిపల్ ఎన్నికలలో పాల్గొనరాదని వారిని ప్రశంసించిరి, మునిసిపాలిటీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు పాల్గొనక పట్టణ ... వారిని ఎన్నుకొనిన ... సంతోషించుదురని, ... పట్టణములో జరిగిన ... బాగుండునని సూచించిరి. సుబ్బనాయుడుగారు చిత్తూరుపట్టణ మునిసిపాలిటీలో 17 సంవత్సరములపాటు, సభ్యులుగావుండి బీదప్రజలకు చాలా సహాయము చేసిరని, సహకారసంఘములలో కూడా ఆయన చేసిన సేవ చాలా ప్రశంసనీయమైనదని యిటువంటి స్నేహితుని ఛాయాచిత్రము బహిరంగపరచుట తమకు చాలా సంతోషమైనదని చెప్పిరి.

ఎ. కన్నయ్యనాయుడుగారి వందనములతో సభ ముగిసినది. (స్వ. వి.)

వ్యవసాయ కూలీల అధికార ప్రకటన

48 మంది ముద్దాయిలకు శిక్షలు

మచిలీపట్నం, మార్చి 18: కృష్ణాజిల్లా దివితాలూకా నడకుదురు గ్రామమునకు చెందిన జాలమాలెంకు ప్రక్కగా నున్న ఇసుకతెల్లు లంకలోని 250 యకరాల భూమిని సేద్యము చేసుకొనుటకు హక్కుగల చల్లపల్లి రాజాగారు వేలము వేయగా ఆ లంకలోని రైతులు కొందరు వేలంలో పాల్గొని వ్యవసాయము హక్కు పొంది, ఈ సంవత్సరం మినుము వగైరా పైరులను వేసిరి. జమీందారువద్ద వేలంపాటలో హక్కు పొందిన రైతులకు హక్కులేదనియు, తమకే 4 సంవత్సరములనుండి వ్యవసాయము చేసుకొను హక్కు ఉన్నదనియు చెప్పుచు, ఆచుట్టుపక్కల గ్రామములలోని వ్యవసాయ కూలీలు అసలు హక్కుదారులైన రైతులను పొలములోనికి రానివ్వకుండా ఆటంకపరచిరి. ఈ విషయముపై, రైతులు పిటీషను పెట్టగా బందరు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారు భూమిని, భూమిలోని పైరును జప్తుచేసి, లంకలకు ప్రత్యేకంగా ఒక డెప్యూటీ తాసీల్దారును మేజిస్ట్రేటు హోదాతో నియమించిరి. వ్యవసాయ కూలీలు యీ జప్తుచేయబడిన పొలములలో కోరబడి పైరుకోయుట ప్రారంభించిరి. ఈ విషయమును లంకల డెప్యూటీ తాసిల్దారు అధికారులకు తెలియజేయగా, చల్లపల్లి పోలీసు సబ్ఇన్స్పెక్టరు పోలీసు బందోబస్తుతో లంకలకు వెళ్లి 52 మంది కూలీలను అరెస్టుచేసి, వారిపై 143, 426, 447 సెక్షనుల క్రింద కేసు పెట్టిరి. దివి తాలూకా సబ్ మేజిస్ట్రేటుగారు చల్లపల్లిలో క్యాంపుకోర్టు పెట్టి ముద్దాయిలను విచారించి, 4 గురను వదలివేసి, మిగతా 48 మందికి ఒక్కొక్క సెక్షను క్రింద 3 మాసముల చొప్పున కఠినశిక్ష విధించిరి. శిక్ష విధింపబడిన ముద్దాయిలలో 4 గురు స్త్రీలుకూడ కలరు. మొగ ముద్దాయీలు రాజమండ్రి జైలునకు, స్త్రీ ముద్దాయీలు వెల్లూరు జైలునకు పంపబడిరి. (స్వ. వి.)

ఆం. రా. హోమియోపతి వైద్యమహా సభ తీర్మానములు

గుడివాడ, మార్చి 13: ఇటీవల ఇక్కడ జరిగిన ఆంధ్రరాష్ట్ర హోమియోపతీ వైద్యమహాసభలో యీక్రింది తీర్మానము లామోదింపబడెను. ప్రభుత్వము హోమియోపతీ వైద్య విధానమును గుర్తించి హోమియోపతీ వైద్యులకు అవసరమగు సహాయము చేయవలెను. ఆంధ్రరాష్ట్ర హోమియోపతీ వైద్యకళాశాలను గుర్తించి అవసరమగుధనసహాయ చేయవలెను. హోమియోపతీ వైద్యములోనున్న గొప్పతనమును గుర్తించవలెను. సెంట్రల్ హోమియోపతీ స్టోర్సును ఒక లిమిటెడ్ కంపెనీగా చేయుటకుగాను ఒక ఉపసంఘమును నియమించిరి. స్వ. వి.

రాజమండ్రిలో గవర్నరుసతి కార్యక్రమం

రాజమండ్రి, మార్చి 12: మదరాసు గవర్నరు దంపతులు సపరివారంగా మొన్న రాత్రి కోకనాడనుండి యిక్కడకువచ్చిరి. రాజమండ్రిలో గవర్నరుగారి కార్యక్రమము లోగడ ప్రకటింపబడినది.

గవర్నరు సతీమణి నిన్న ఉదయం సబ్‌కలెక్టరు శ్రీ ఓట్ల సత్యనారాయణగారితో కలసి స్థానిక మాతా శిశుసంరక్షణాలయమును దర్శించిరి. లేడీ నైకి డా॥ పాల కోటేశ్వరి ... వంగేటి నారాయణస్వామిగార్లు స్వాగతమిచ్చిరి. అక్కడనుండి గవర్నరు సతీమణి కుష్టురోగ శరణాలయమును దర్శించెను. దారిలో శ్రీ ఆలపాటి భాస్కర రామయ్య, వారి శ్రీమతి దేవకీదేవిగారు, గవర్నరు సతీమణికి రు. 1000 లను కానుకగా యిచ్చిరి. కుష్టురోగశరణాలయమువద్ద డా॥ క్రోషి, మిస్. బ్లెయిర్‌గార్లు లేడీ నైకి స్వాగతమిచ్చిరి. అక్కడనుండి లేడీ నైమిషన్ ఆస్పత్రికి వెళ్లిరి. డా॥ ..., డా॥ ... గార్లు స్వాగతమిచ్చిరి. ... లేడీ నైగారు మిషన్ ఇండస్ట్రియల్ హోమును దర్శించిరి. ... కృషిని గవర్నరు సతీమణి ప్రశంసించెను. సాయంకాలం లేడీ నైగారు టి. వి. గోపాలరావు నాయుడు బాలికా పారిశ్రామిక పాఠశాలను దర్శించిరి. అక్కడనుండి లేడీ నై మహిళామహాసభ సదనమును దర్శించెను. రాత్రి మెయిలులో గవర్నరు దంపతులు చెన్నపురి వెళ్లిరి.

చిత్తూరు మునిసిపల్ కౌన్సిలు సమావేశం

చిత్తూరు, మార్చి 13: ఈ పట్టణ మునిసిపల్ కౌన్సిలు మొన్న శ్రీ రఘుపతిశెట్టిగారి అధ్యక్షతన సమావేశమై పట్నంలోని 15వ వార్డునకు 'మహాత్మానగర్' అని పేరు పెట్టుటకు తీర్మానించింది.

స్థానిక కాంగ్రెసు కౌన్సిలరు సభ్యులు మొన్న సమావేశమై యీ నెల 14వ తేదీన యిక్కడకు వచ్చుచున్న మదరాసు ప్రభుత్వ స్థానిక పరిపాలన మంత్రి గా॥ కల్లూరి చంద్రమౌళిగారికి స్వాగతపత్రము సమర్పించుటకు నిర్ణయించిరి స్వ. వి.

భీమవరం ఉత్పత్తికేంద్ర గార్ల సహకారసంఘము రద్దు

భీమవరం, మార్చి 12: స్థానిక ఉత్పత్తి ... సంఘమును రద్దు చేయుచు ... సభ్యుల ... చేయించవలసిందని ప్రభుత్వమును కోరుచు తీర్మానించిరి. స్వ. వి.

అపరిశుద్ధ ఆహారము

మొదట ఆరోగ్యంకూడ పూర్తిగా చెడు ఫలితాన్నిస్తుంది. తర్వాత మిగతా బాధలన్నీ కలుగుతాయి. అన్నింటికన్నా లివరుకే ఎక్కువ చెరుపుకలుగుతుంది. అప్పుడప్పుడు లివర్జిన్ పుచ్చుకుంటూ వుంటే జీర్ణించిన టాక్సిన్‌ను లివర్‌నుండి తొలగించి రక్తమును పరిశుభ్రపరచును.

నిజాంవిషయంలో ప్రభుత్వ నైఖరిపట్ల ప్రజల అసంతృప్తి

హోంశాఖ విధానంపై అధినివేశ శాసనసభలో సభ్యుల తీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, మార్చి 15: ఈవేళ భారతశాసనసభ బడ్జెట్‌లో హోంశాఖకై ప్రత్యేకించబడిన గ్రాంట్లను గురించి చర్చిస్తూ, హోంశాఖవారు ప్రభుత్వనిర్వహణ, శాంతిరక్షణ, మొదలైనవి నిర్వహించటంలో అవలంబిస్తున్న విధానాన్నీ, సంస్థానాలపట్ల, ముఖ్యంగా హైదరాబాదువట్ల, అనుసరిస్తున్న వైఖరినీ, చాలా తీవ్రంగా విమర్శించారు. నిజాంతో ఇండియాప్రభుత్వం చేసుకున్న యథాతథపు ఒడంబడికా, ఇతర అంశాల్లో ప్రదర్శించబడుతున్న వైఖరీ, ప్రజలకు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నవనీ, ప్రభుత్వం వెంటనే శ్రద్ధ తీసుకుని ఉచితమయిన విధంగా ప్రవర్తించాలని, డా॥ పంజాబ్ రావ్ దేశముఖ్, రాజమూల్ హుసేన్, బి. ఎస్. మూనవల్లి గార్లు విమర్శించారు.

శాంతిభద్రతలను కాపాడటంలో ప్రభుత్వం ప్రజల ప్రాథమిక హక్కులనుకూడా అణిచివేస్తున్నట్లు అభిప్రాయం ఏర్పడటం పొరబున్నదనీ, గాంధీ మహాత్ముని హత్యను నెపంగా పెట్టి ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులను అణిచివేస్తున్నదనీ నిందారోపణలు చేస్తూ కొందరు సభ్యులు విమర్శించారు. హోంశాఖమంత్రి సర్దార్ పటేల్‌గారు అస్వస్థతగా ఉండి సభకు రానందువల్ల గనులు, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి గాడ్గిల్‌గారు చర్చకు సమాధానం ఇచ్చారు.

ఢిల్లీ, అజ్మీర్, కూర్గుల పాలన

ఢిల్లీ, అజ్మీర్, మార్వారా, కూర్గు రాష్ట్రాలకు గవర్నర్లు కాని, శాసనసభలు గాని లేవు. వాటిని కేంద్ర ప్రభుత్వమే చీఫ్ కమిషనర్ల ద్వారా పరిపాలిస్తుంది. ఆ రాష్ట్రాల్లో ప్రజా ప్రతినిధి పరిపాలనను నెలకొల్పాలని ఒకటీ, ఆ ప్రాంతాలలో శాంతిభద్రతా రక్షణ ఏర్పాట్లను చర్చించాలని మరొకటీ, రెండు కోత తీర్మానాలను లాలా దేశబంధు గుప్తాగారు ప్రతిపాదించారు. "ఈ రాష్ట్రాల విషయమై ఒక సలహాసంఘాన్ని, ఎంతో ఆందోళన జరిగినమీదట ప్రభుత్వం నియమించింది. కాని ఢిల్లీలో మతకలహాలు అత్యంత విషమంగా ఉన్నప్పుడు కూడా చీఫ్‌కమిషనర్ దానిని సమావేశ పరచలేదు. ఈ ప్రాంతాల్లో తక్షణం ప్రజాప్రతినిధి పాలనను నెలకొల్పాలని, ఈ శాసనసభ ప్రత్యేకంగా నియమించిన కమిటీ సిఫార్సు చేసింది. ఆ సిఫార్సును ప్రభుత్వం వెంటనే అనుసరించాలి. ఢిల్లీ మొదలైన ప్రాంతాల్లో పోలీసు సిబ్బందినీ, సి. ఐ. డి. శాఖనూ బలపరచటం అవసరం."

పండిత ముకుట బిహారీలాల్‌గారు ప్రతిపాదనలను సమర్థించి ఐ. సి. ఎస్. వారిని చీఫ్ కమిషనర్లుగా నియమించే ఆచారాన్ని ఖండించారు.

పౌరహక్కులకు భంగం

ప్రభుత్వం ప్రాథమిక పౌరహక్కులను భంగపరుస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారనీ, ఆ విషయమై చర్చించవలసినదనీ షిబన్‌లాల్ సక్సేనాగారు ఒక కోత తీర్మానాన్ని ప్రతిపాదించాడు. ఆయన ఈ క్రింది విధంగా వాదించాడు: "గాంధీమహాత్ముని హత్యానంతరం చాలమంది ఆర్. ఎస్. ఎస్. సభ్యులు నిర్బంధించబడ్డారు. నేరంతో సంబంధమున్నవారికి అవశ్యం శిక్షించవలసినదే కాని అందరినీ ఇష్టంవచ్చినట్లు బాధించకూడదు. ఈవిధంగా చేస్తే ప్రభుత్వం ఈ అవకాశాన్ని, రాజకీయ ప్రత్యర్థులను అణిచివేయటానికి ఉపయోగిస్తున్నదన్న నిందను మూటకట్టుకోవలసి వస్తుంది"

పండిత ఠాకూర్‌దాస్ భార్గవా దీనిని బలపరిచారు.

ప్రభుత్వోద్యోగులపై విమర్శ

ప్రభుత్వశాఖల్లోని ఉద్యోగులను తీవ్రంగా విమర్శిస్తూ, శాఖానిర్వహణంలో పూర్తి మార్పులు రావలసినదని మోహన్‌లాల్ సక్సేనా వాదించారు. ఆ ఉద్యోగులను ఈ క్రింది విధంగా విమర్శించారు:

"ప్రభుత్వశాఖలన్నిటిలోనూ దుష్పరిపాలన వెనక ఉన్నట్లుగానే వున్నది కాని [illegible] ఈశాఖలు ఇంతకాలమూ సాధించిన ఉత్పత్తి ఎల్లా, [illegible] మాత్రమే. అందులోనూ ఈశాఖల్లో ఐ. సి. ఎస్. వారు [illegible] స్వాతంత్ర్యోద్యమంలో చదువులు మానివేయమని గాంధిజీ ఇచ్చిన పిలుపును [illegible] ఇంకా ఇటువంటి వాళ్లే [illegible]

పాకిస్తాన్, బర్మాలలోని ఉద్యోగుల, స్వాతంత్ర్యం రాగానే [illegible] తమ జీతాలను తగ్గించుకున్నారు కాని మన ఉద్యోగులు మాత్రం స్వాతంత్ర్యం వచ్చినా, [illegible] వేలకు మించి జీతాలు ఉండకూడదని నిర్ణయించినా, [illegible] మీ సహాయం లేకుండానే, మేము బ్రిటిష్ వారిని ప్రతిఘటించి స్వాతంత్ర్యాన్ని సాధించాము. ఇప్పుడు మీ సహాయం లేకపోతే బతకలేమా?"

ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మొదలైనవి అనుసరించే పద్ధతులను ఆయన విమర్శించి, మధ్యతరగతి ఉద్యోగులను ప్రతిశాఖలోనూ పరిశీలనకై నియమించాల సూచించాడు.

హైదరాబాద్ సమస్య

హైదరాబాద్‌పట్ల ప్రభుత్వవైఖరి తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నదంటూ, డా॥ పంజాబ్ రావ్ దేశముఖ్ ఈ క్రిందివిధంగా వాదించాడు:

"హైదరాబాద్ సమస్యను ప్రభుత్వం ఇంతవరకూ తేల్చనందునూ, దానిపట్ల వాండ్లు అవలంబిస్తున్న వైఖరికీ ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలుగుతున్నది. ఇత్తేహాదుల్ గూండాలు, సైనికులు తరుచుగా సరిహద్దులు దాటివచ్చి యూనియన్ ప్రజలను హింసిస్తుండగా ప్రభుత్వం ఏమీ చేయకుండా కూర్చున్నదని ప్రజలు నిందిస్తున్నారు. ఇంతకుముందే శాంతిభద్రతల రక్షణవిషయమై చర్చ జరిగింది. గాంధీమహాత్ముని హత్య సందర్భంలో ఆర్. యస్. యస్. వారిని అరెస్టు చేస్తున్నారు. గాంధీ మహాత్ముని హత్య కేవలం ఒక ఉన్మాదిచేసినది కాదనీ, హైదరాబాద్‌పట్లా, ముస్లిములపట్లా, పాకిస్తాన్‌పట్లా మన ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరికి చాలమందికి తీవ్ర అసంతృప్తి కలిగినదనీ దానిఫలితమే ఈహత్య అనీ భావించేవారు కూడా వున్నారు. హైదరాబాద్ వ్యవహారంలో మనశక్తిని కనిపెట్టే పోవాలన్నమాట నిజమే కాని సరిహద్దుల్లో ఉన్న ప్రజలూ, సంస్థానంలోని ప్రజలపట్ల మన బాధ్యత ఒకటి ఉన్నది. మన ప్రభుత్వం ఈసందర్భంలో గట్టిదలగా పనిచేయవలసిన తరుణంవచ్చింది"

సంస్థానాన్ని ఆక్రమించాలి

రాజమూల్ హుసేన్‌గారు ఈ క్రిందివిధంగా మాట్లాడారు:

"ప్రభుత్వం సంస్థానాలతో ముఖ్యంగా హైదరాబాద్‌తో [illegible] చాలి. సంస్థానాధీశులే వారి ఉండకూడదు. నిజాంతో జరుపుతున్న సంప్రతింపులను కట్టిపెట్టి వెంటనే సైన్యాలను పంపి సంస్థానం ఆక్రమించాలి [illegible] నిజాము ఎన్నడూ స్వతంత్రుడుగా లేడు. మొగల్ సామ్రాజ్యంలో అతడు ఒక గవర్నర్ (సుబేదార్) మాత్రమే. 1800 సం॥ లో [illegible] ఒడంబడిక చేసుకునేటప్పుడుకూడా [illegible] సుబేదార్ అనే వ్యవహరించారు. నిజాంతో ప్రస్తుతం జరుగుతున్న సంప్రతింపులు కేవలము నిరుపయోగం. ప్రధాని నెహ్రూ సమస్య మాట్లాడుతూ ఇటువంటి సమస్యలన్నిటినీ సంస్థానప్రజల ఇష్టాన్ని బట్టి పరిష్కరిస్తామన్నాడు కాని సంస్థానంలో [illegible] ప్రజాభిప్రాయం తెలిసే అవకాశం ఏమున్నది?"

బి. ఎస్. మూనవల్లిగారు మాట్లాడుతూ ప్రజలు యథాతథపు ఒడంబడికవల్ల చాల అసంతృప్తి చెందారనీ, సంస్థానంలోనూ, బయటా, ప్రజలందరూ ప్రభుత్వం గట్టి చర్య తీసుకుంటుందని ఎదురుచూస్తున్నారనీ అన్నాడు. చిన్నసంస్థానాలను జిల్లాలలో కలిపివేయటంలో ప్రజల ఆశయాలను గమనించటంలేదని విమర్శించాడు. డా॥ పట్టాభి సీతారామయ్యగారు [illegible] ఒరిస్సా, మధ్యరాష్ట్రాలలో విలీనం విషయమై ఉన్న వివాదాన్ని [illegible] మాట్లాడాడు

గాడ్గిల్ జవాబు

హోంమంత్రి సర్దార్ పటేల్‌కు అస్వస్థతగా ఉండి రానందున, గాడ్గిల్‌గారు చర్చకు ఈ క్రింది సమాధానం ఇచ్చాడు.

"ఢిల్లీ, అజ్మీర్-మార్వారా, కూర్గు రాష్ట్రాల పరిపాలనా సంస్కరణల అధికారం రాజ్యాంగపరిషత్తుకు మాత్రమే వున్నది. ప్రజాపరిషత్తు పనిచేసేటప్పుడు వరకు ఓపికపట్టాలి. శాంతి భద్రతలను కాపాడేమిషతో ప్రభుత్వం పౌరహక్కులను భంగపరుస్తున్నదన్నమాట అసత్యం. అంతమాత్రచేత దుష్టవర్గాలను ఉపేక్షించటమూ లేదు. కాని ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో మేము కొంచం గట్టిగానే వ్యవహరించక తప్పదు.

ఈ సందర్భంలో ఒకటి గమనించాలి. హిందూమహాసభ, ఆర్. ఎస్. ఎస్. లు కాంగ్రెసులో కలిసిపోవాలని సర్దార్ పటేలు లక్నోలో చెప్పినదానిని సభ్యులు విమర్శించారు. కేవలం దండప్రయోగం వల్లనే లాభంలేదనీ, ప్రజలకు నచ్చచెప్పి వారి బాధ్యతను తెలియజేయటం అవసరమనీ ఆయన అన్నాడు. అందులో ఏమీ సందేహంలేదు. బలంతో అణచబడ్డ ప్రజలు ఎప్పుడు, ప్రమాదకారులుగానే వుంటారు.

ప్రభుత్వోద్యోగులనుగురించి చేసిన విమర్శ కేవలం పొరపాటు అభిప్రాయాలనుబట్టి చేసినది. ఎప్పుడూ ఉద్యోగులు రాజకీయాలకు అతీతంగానే వుండటం అవసరం. ప్రభుత్వశాఖల్లో తగిన సంస్కరణలు చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నవి"

హైదరాబాద్ విషయమై గాడ్గిల్ ఇచ్చిన జవాబును విడిగా ప్రకటించాము.

డా॥ ఎస్. భట్నగరు

మదరాసు, మార్చి 16: డా॥ సర్ ఎస్. భట్నగరుగారు, ఇండియాప్రభుత్వం సైంటిఫిక్ రిసెర్చి డైరక్టరు సోమవారం నాడు మదరాసునుండి కలకత్తాకు విమానంలో పోయి రాత్రి తిరిగివచ్చిరి. మంగళవారం ఆయన మంత్రి సీతారామరెడ్డిగారిని, సర్ ఎ. లక్ష్మణస్వామిమొదలియారు, డా॥ అళగప్పచెట్టిగార్లతో సంప్రదించి, రేపు ఢిల్లీకి పోయెదరు.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 16:

వేరుసెనగ (581 కా 1-8 ఎక్స్ గోదా గిడ్డంగులు) మెషిన్ (సెల్ఫ్ టాక్స్‌తోసహా) బజారు రు. 132, 128-0 0
ఆఫీసువద్ద రు.

వేరుశెనగనూనె: ఎక్స్ పెల్లర్ (టోల్‌గోల్)
(సేల్స్‌టాక్స్‌తోసహా) రు 280-0 0, 285 (గ్యారంటీ)
[illegible] బజారు డెలివరీ ఎక్స్ పెల్లర్ [illegible] ఇంగ్లీషు కాండి 500 [illegible] రు. 365-0-0

కొబ్బరినూనె (89 [illegible]) రు. 18-12 9

బంగారు-వెండి చేటి మధ్యాహ్నం 3 గంటలకు [illegible] 1-8 [illegible] సేల్స్‌టాక్స్‌తో సహా [illegible] 71-0-0 [illegible] బంగారు తులం 110 8-0 [illegible] 109-0-0, సిమవెండి తులం 100-8 (రెడీ) 164-8-0 తులం వెండి 1-8 1-11.0

పంచదార

2అందరు "కాన్పూరు" రు. 104-8-0, 105
2 అందరు "ప్యారీ" రు. 103, 103-8-0
2 అందరు "పుయ్యూరు" రు 108 8-0, 104-8-0

మద్రాసులోహపుమార్కెటు

ఇనుము [illegible] 1 8 [illegible] 14 నుండి రు 2 వరకు, ఇత్తడి [illegible] 1/4" రు 2/- 3/4" రు 2-8-0 నుండి రు 3-8-0వరకు యం. యస్. చదరపు యినుములు (హండ్రెడ్ వెయిట్ 1 కి) రు 17-4-0 యం. [illegible] పట్టీలు 1/2" [illegible] 17-4-0 1/2" రు 17-7-0 3/8" రు 18-8-0 1/4" రు 21 (హండ్రెడ్ వెయిట్) [illegible] 10 జి రు 21-8-0 24 జి రు 22-4-0 26 జి. రు 24-15-0 (హండ్రెడ్ వెయిట్) బేలింగ్ [illegible] 3/4" రు 22-4-0 1/2" రు 54-12-0 హండ్రెడ్ వెయిట్ [illegible] హండ్రెడ్ వెయిట్ 1 కి రు 31-8-0 నుండి 44-4-0 [illegible] 12 జి రు 39-0-0 హండ్రెడ్ వెయిట్ 1 కి యం యస్ [illegible] చీలలు 1/4" 5/16" [illegible] 1 కి రు 1-12-0 3/8" రు 1-8-0 1/2" 0-12-0 నుండి 0-14 0 [illegible] హండ్రెడ్ వెయిట్ 1 కి 16-12-0 నుండి రు 17-12-0 [illegible] హండ్రెడ్ వెయిట్ 1 కి రు 16-12-0.

న్యూయార్కు దూది

న్యూయార్కు, మార్చి 15:
మార్చి 33 90/33 90
మే 33.95/33.95 జూలై 33 22/33 22 అక్టోబరు 30 40/30 40 డిసెంబరు 29 85/29 85 మార్చి 29 60/నా మే 29 3 /నా. జూలై 28 65 నా

[illegible]	[illegible]	34 87
[illegible]	([illegible])	34 38
	[illegible]	[illegible] 9

ఫిలిప్పీన్స్ అధ్యక్షుడిపై "ప్రావ్డా" ఆరోపణ

మాస్కో, మార్చి 14: "కొద్ది వీళ్ల క్రిందట ఎవరు జపాను కీలుబొమ్మ ప్రభుత్వంలో చేరి అమెరికాకు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించారో వారినే అమెరికా వారు ఫిలిప్పైన్సుకు అధ్యక్షుడుని చేసింది." అని ఫిలిప్పీన్స్ దీవుల అధ్యక్షుడు డా॥ మాన్యుయల్ రాక్సాస్‌పై సోవియట్ వార్తాపత్రిక "ప్రావ్డా" నిందాగర్భిత వ్యాసం వ్రాసింది.

"తనను అధ్యక్షుణ్ణిచేసినందుకుమారుగా డాక్టరు రాక్సాస్ అమెరికన్ పెట్టుబడిదారులకు దోపిడీకి, ఎటిటరికి యుద్ధస్థావరాలను, యిస్తున్నాడు. ప్రజాఉద్యమాలను నొక్కివేస్తున్నాడు. ఈమధ్యనే రైతు ఉద్యమాన్ని, స్వతంత్రవాదుల ఉద్యమాన్ని (గొరిల్లాలు) అణచివేశాడు. ఈ ఉద్యమాలకు రష్యన్ సహాయమున్నదని మొదట ఆరోపించినా, లేదని తరువాత కానే ఒప్పుకున్నాడు. డా. రాక్సాస్ అబద్ధములాడటానికి సిగ్గుపడడు. కేవలం అమెరికను యజమానులకు దాస్యం చేయటానికి మాత్రం సిద్ధంగా వుంటాడు." అని "ప్రావ్డా" నిందించింది.

తిరుత్తని దేవాలయంలో హరిజన ప్రవేశం

తిరుత్తనిలోని నటరాజ దేవాలయమునందు హరిజన ప్రవేశోత్సవము 21 వ తేదీన జరుగును. స్పీకరు జె శివషణ్ముగం పిళ్లై, గా॥ ఆర్. బి రామకృష్ణరాజు, గా॥ ఎం. భక్తవత్సలంగార్లు పాల్గొందురు తాలూకా కాంగ్రెసు సంఘంవారు తగు యేర్పాటులు చేయుచున్నారు.

Edited, Printed & Published by S. Sambu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T. Madras.